




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 255 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 22 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 255 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 22 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్...
# 28 మంది మావోయిస్టుల హతం

- నారాయణపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్
- మావో అగ్రనేత ఘనంబాల కేశవరావు మృతి చెందినట్టు సమాచారం
- ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు

ఛత్తీస్ గఢ్ అడవులు మరోసారి తుపాకుల గర్జనతో దద్దరిల్లాయి. నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఏకంగా 28 మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నట్టు సమాచారం. మరికొందరు మావోలు గాయపడినట్టు సమాచారం. మాఢ్ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతాబలగాలు ఈ ఆపరేషన్ చేపట్టాయి. బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు ఆపరేషన్ లో పాల్గొన్నాయి. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి.

## మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు మృతి



బీజాపూర్, చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు.

నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. భద్రతా దళాలకు అభినందనలు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ వివరాలు 2లో..

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న
# గొప్పవరం యోగా

- జూన్ 21న వరల్డ్ యోగా డే
- విశాఖ ఆర్కే బీచ్ లో 5 లక్షల మందితో కార్యక్రమం
- హాజరవుతున్న ప్రధాని మోదీ
- యోగాంధ్ర వెబ్ సైట్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్: ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 21న విశాఖలో వివరాలు 2లో..

## భయపెట్టి పాలించాలనుకుంటున్నారు...
# మద్యం కుంభకోణం జరగలేదు

- ఏపీలో అరాచక పాలన సాగుతోందన్న ఎంపీ మిథున్ రెడ్డి
- ఇంటింటికీ రేషన్ వాహనాల రద్దు సరికాదని వ్యాఖ్య
- సంక్షేమ పథకాలు ఆపారని ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలనపై వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి పరిపాలించాలనుకోవడం వివరాలు 2లో..

# ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనిత

- జూన్ 21న విశాఖకు ప్రధాని మోదీ
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొననున్న ప్రధాని
- సాగర తీరంలో ఏర్పాట్లపై హెూంమంత్రి అనిత సమీక్ష
- అధికారులతో కలిసి భద్రతా ఏర్పాట్ల పరిశీలన
- సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఆదేశం



పెన్ పవర్ డెస్క్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పర్యటించను న్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవా వివరాలు 2లో..

# కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా...

ఏపీ ప్రజల కోసం వీరు హృదయాలనే తెరిచారు



- ఏపీకి ఐదు కుంకీ ఏనుగులను అందించిన కర్ణాటక ప్రభుత్వం
- కర్ణాటక విధానసౌధలో ఏనుగులను స్వీకరించిన పవన్ కల్యాణ్
- రాజకీయాలకు అతీతంగా సాయం చేసిన కర్ణాటకకు కృతజ్ఞతలు తెలిపిన పవన్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో పంట పొలాలు, జనావా సాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా, కర్ణాటక ప్రభుత్వం అందించిన వివరాలు 2లో..

## యూపీఐ లావాదేవీలు
# ఇక మరింత సురక్షితం

- మొబైల్ ఆర్థిక మోసాల కట్టడికి కేంద్రం చర్యలు
- 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) ఆవిష్కరణ
- ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి సంస్థలకు డిఐపి హెచ్చరికలు
- అనుమానిత నంబర్లకు రిస్క్ ఆధారిత వర్గీకరణ




పెన్ పవర్ డెస్క్: దేశంలో మొబైల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. టెలికాం శాఖ (డాట్) బుధవారం 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) అనే నూతన వ్యవస్థను భాగస్వామ్య పక్షాలతో పంచుకోనున్నట్లు ప్రకటించింది. ఈ విశ్లేషణాత్మక సాధనం, సైబర్ మోసాల నివారణలో ఆర్థిక వివరాలు 2లో..

# బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా

- టీడీపీ కార్యకర్తలే పార్టీకి బలమన్న మంత్రి లోకేశ్
- మృతిచెందిన నేత బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని హామీ
- ఉండవల్లి నివాసంలో బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులతో లోకేశ్ భేటీ
- హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి
- ఆర్థిక సాయంతో పాటు, ఇంటి తాకట్టు విడిపిస్తానని లోకేశ్ హామీ



వివరాలు 2లో..

# తెలుగు రాష్ట్రాల్లో సినీ థియేటర్ల మూసివేత నిర్ణయం వాయిదా



- జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత నిర్ణయం వాయిదా
- ఫిలిం ఛాంబర్‌లో పంపిణీదారులు, నిర్మాతలతో కీలక చర్చలు
- సమ్మె వద్దని, చర్చలతోనే పరిష్కారమని మెజారిటీ సభ్యుల అభిప్రాయం
- గతంలో బంద్‌లు, నిలిపివేతలతో ఫలితం లేదన్న వాదన
- సినిమాలు నడుపుతూనే సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయం
- పైరసీ, ఓటీటీ దెబ్బకు తగ్గిన ప్రేక్షకులు, వరుస సినిమాల విడుదల నేపథ్యంలో ఈ నిర్ణయం

వివరాలు 2లో..

# కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన వైఎస్ షర్మిల
- కార్మికులను తొలగిస్తే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- కేంద్రం కుట్రపూరితంగా ప్లాంట్‌ను నష్టాల్లోకి నెడుతోందని ఆరోపణ
- రూ.11 వేల కోట్ల సాయం పేరుతో మోసం జరిగిందని విమర్శ
- రాష్ట్ర ప్రభుత్వం, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తీరుపై తీవ్ర అసంతృప్తి
- అదానీ కోసమే స్టీల్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజం



పెన్ పవర్ డెస్క్:విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తొలగిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వివరాలు 2లో..

## ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...
# కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన



- ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో భీకర ఎదురుకాల్పులు
- మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు (బసవరాజు) మృతి
- మొత్తం 27 మంది మావోయిస్టులు హతం
- కేశవరావుపై రూ.1.5 కోట్ల రివార్డు
- నక్సలిజం నిర్మూలనలో మైలురాయి: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా
- 2026 మార్చి కల్లా నక్సలిజం నిర్మూలన లక్ష్యం: కేంద్రం

పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ కీలక పరిణామంపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 27 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు, వారిలో బసవరాజు కూడా ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారని ఆయన తెలిపారు. బసవరాజు తలపై రూ. 1.5 కోట్ల భారీ రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఉన్నాడని ఉదయం నుంచి ఇప్పటివరకు అనే కథనాలు వచ్చినప్పటికీ, అమిత్ షా చేసిన తాజా ప్రకటనతో ఆయన మృతి విషయం నిర్ధారణ అయింది.

**నక్సలిజం నిర్మూలనలో కీలక విజయం: అమిత్ షా**

ఈ ఘటనపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందిస్తూ, వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వాయిస్ ఛేంజ్. అవుతుందా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాత్రం ఈసారి ఖచ్చితంగా అధికారంలోకి రావడం ఖాయమని గట్టిగా నమ్ముతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతతో తమను మరోసారి అధికారంలోకి ప్రజలు తెచ్చుకుంటారని విశ్వసిస్తున్నారు. జగన్ లో మాత్రం ఫుల్లు కాన్ఫిడెన్స్ కనపడుతున్నప్పటికీ నేతల్లో మాత్రం అది కనిపించడం లేదు. నలభై శాతం ఓట్లు వచ్చి పదకొండు స్థానాలు రావడంపై వైసీపీ నేతలు నేటికీ అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేసినా పార్టీ ఇంత దారుణమైన ఓటమికి గల కారణాలను నేతలు తమ కిందిస్థాయి నేతలతో మాట్లాడుతూ తెలుసుకుంటున్నారు. వైసీపీ పట్ల ప్రజల్లో సానుకూలత ఉన్నప్పటికీ ఇంత దారుణమైన ఓటమికి గల కారణాలపై నేతలు ఒక క్లారిటీకి వచ్చినట్లు కనపడుతుంది.

**నేతల నుంచి సూచనలు వస్తున్నా...**

అందుకే వైసీపీలో నేతల వాయిస్ ఛేంజ్ అవుతుంది. జగన్ తన పద్ధతి మార్చుకోవాలంటూ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి లాంటివాళ్లు వ్యాఖ్యానించారు. అదే సమయంలో గుడివాడ అమర్నాథ్ లాంటి నమ్మకమైన నేతలు కూడా వాలంటీర్లను దగ్గరకు తీసుకుని తాము ఓటమి పాలయ్యామని అనేశారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లాంటి వాళ్లు అయితే జగన్ మెతక వైఖరి వల్లనే ఓడిపోయమాని బహిరంగంగానే చెబుతున్నారు. ఇలా ఎవరికి వాళ్లు ఓటమికి గల కారణాలను ఏడాది కాలం నుంచి విశ్లేషించుకుంటూ వస్తున్నారు. జగన్ తీరు మార్చుకోవాలని కూడా కొందరు సూచిస్తున్నారు.

**అందువల్లనే ఓడామంటూ...**

అయితే బీజేపీతో పొత్తు పెట్టుకోక పోవడం వల్లనే ఓడిపోయామని బాధపడే వారు కూడా వైసీపీ నేతల్లో ఎక్కువ మంది ఉన్నారు. బీజేపీ వల్లనే ఏపీలో కూటమి ఇన్ని సీట్లు గెలిచిందన్న నమ్మకంతో ఉన్న వైసీపీ నేతలు వచ్చే ఎన్నికల్లోనైనా బీజేపీతో పొత్తుకు జగన్ ప్రయత్నించాలని సలహాలు ఇస్తున్నారు. ఇటీవల కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కూడా ఇదే రకమైన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోకపోవడం వల్లనే ఇంత దారుణమైన ఓటమిని చవి చూశామని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లోనైనా కమలంతో దోస్తీకి దిగాలంటూ తాను జగన్ కు సూచిస్తానని కూడా నల్లపురెడ్డి అనడం చర్చకు మరింత దారి తీసింది.

**అన్ని బిల్లులకు మద్దతిచ్చి...**

కానీ జగన్ ఇప్పటి వరకూ బీజేపీతో నేరుగా పొత్తు పెట్టుకోలేదు. 2014లోనే వైసీపీని బీజేపీ పొత్తుకు ఆహ్వానించింది. అయితే కొన్ని వర్గాలు తమకు దూరమవుతాయని భావించిన జగన్ బీజేపీతో ప్రత్యక్ష పొత్తుకు దిగలేదు. అప్పటి నుంచి బీజేపీతో పరోక్షంగా సత్సంబంధాలు నెరుపుతున్నప్పటికీ, నేరుగా ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని బిల్లులకు వైసీపీ మద్దతిస్తూనే వస్తుంది. అంటే బీజేపీకి బి టీంగానే వైసీపీ వ్యవహరిస్తుంది. కానీ నేరుగా పొత్తు పెట్టుకునేందుకు జగన్ అంగీకరించలేదు. ఈసారి కూడా అదే రకంగా జగన్ వెళతారని కొందరు చెబుతుండగా, మరికొందరు మాత్రం కమలంతో కలసి వెళితేనే సక్సెస్ అవుతామని అంటున్నారు. మరి ఇప్పుడు బీజేపీ టీడీపీ, జనసేనతో పొత్తులో ఉంది. ఆ రెండు పార్టీలను కాదని వైసీపీ వెంట బీజేపీ ఎందుకు నడుస్తుందన్న ప్రశ్నకు మాత్రం వైసీపీ నేతల మధ్య సమాధానం లేదు.

## కుంకీ ఏనుగులను నేనే జాగ్రత్తగా చూసుకుంటా...

- మొదటి పేజి తరువాయి

ఐదు కుంకీ ఏనుగులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా స్వీకరించారు. ఈ ఏనుగుల సంరక్షణ బాధ్యతను తానే చూసుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

కర్ణాటక విధానసౌధలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖాండ్రే సమక్షంలో ఈ ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “కుంకీ ఏనుగులను అత్యంత జాగ్రత్తగా చూసుకుంటామని కర్ణాటక ముఖ్యమంత్రి గారికి, అటవీ శాఖ మంత్రి గారికి మాట ఇస్తున్నాను. వాటి సంరక్షణను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను” అని హామీ ఇచ్చారు. గత రెండు దశాబ్దాలుగా జనావాసాల్లోకి అడవి ఏనుగులు చొరబడటం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఆస్తులు ధ్వంసమయ్యాయని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. “ఈ రోజు మనకు అందిన ఈ కుంకీ ఏనుగుల వల్ల భవిష్యత్తులో ఎంతో మంది ప్రాణాలను కాపాడగలుగుతాం, ఆస్తి నష్టాన్ని కూడా నివారించగలుగుతాం” అని ఆయన తెలిపారు. అంతేకాకుండా, ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడం, అటవీ సంపద పరిరక్షణ వంటి పలు కీలక అంశాల్లో ఇరు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని పవన్ వెల్లడించారు. “రెండు రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనే ముఖ్యమైన అంశంలో సహకరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయం. వారు కేవలం ఏనుగులనే కాదు, ఆంధ్ర ప్రజల కోసం వారి హృదయాన్నే తెరిచారు” అంటూ కర్ణాటక ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కుంకీ ఏనుగులకు సంబంధించిన ధృవపత్రాలను, సంరక్షణ వివరాల డాక్యుమెంట్లను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి పవన్ కు అందజేశారు. ఈ కుంకీల రాకతో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభించనుంది.

## తెలుగు రాష్ట్రాల్లో సినీ థియేటర్ల

# మూసివేత నిర్ణయం వాయిదా

**పెన్ పవర్ డెస్క్:** జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయమై మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఉదయం నుంచి నిర్మాతలు, పంపిణీదారులతో జరిగిన వేర్వేరు సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. థియేటర్లను నడుపుతూనే ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది.

వివరాల్లోకి వెళితే, ఉదయం 11 గంటలకు తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి సుమారు 40 మంది డిస్ట్రిబ్యూటర్లు హాజరైనట్లు సమాచారం. అనంతరం, సాయంత్రం 4 గంటలకు తెలుగు నిర్మాతలతో ఛాంబర్ పెద్దలు చర్చలు జరిపారు. ఈ రెండు సమావేశాల్లోనూ థియేటర్ల మూసివేత ప్రతిపాదనపై వాడివేడిగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలలో అత్యధిక శాతం మంది సభ్యులు థియేటర్ల సమ్మెకు సుముఖత చూపలేదని, ప్రదర్శనలు కొనసాగిస్తూనే సమస్యలను పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలో క్యూబ్ సమస్యలపై కొన్ని రోజుల పాటు థియేటర్లు మూసివేయడం, అలాగే నటీనటుల పారితోషికాల విషయంలో కొన్ని రోజుల పాటు షూటింగులు నిలిపివేయడం వంటివి జరిగాయని, అయితే ఆ రెండు సందర్భాల్లోనూ ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాలేదని పలువురు సభ్యులు గుర్తుచేశారు. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి థియేటర్లు మూతపడకుండా, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని వారు సూచించారు. ప్రస్తుతం పైరసీ, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు, ఓటీటీ వేదికల ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం గణనీయంగా తగ్గిపోయిందని డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు మే 30 నుంచి పలు సినిమాలు వరుసగా విడుదల కానున్నాయని, ఇలాంటి కీలక సమయంలో థియేటర్లు మూసివేస్తే పరిశ్రమకు మరింత నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి, థియేటర్ల మూసివేత కార్యక్రమాన్ని పునరాలోచించుకుని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి సహకరించే విధంగా తోడ్పడాలని ఎగ్జిబిటర్లకు వారు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో జూన్ 1 నుంచి జరగాల్సిన థియేటర్ల బంద్ ప్రస్తుతానికి ఆగిపోయినట్లేనని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తదుపరి చర్చల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు పడనున్నాయి.

# బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటా

**పెన్ పవర్ డెస్క్:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలని, వారి సంక్షేమానికి తాను పెద్దన్నలా అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడే కార్యకర్తల బాగోగులు చూడటం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలానికి చెందిన దివంగత టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లి నివాసానికి పిలిపించి పరామర్శించారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**కుటుంబ సభ్యుల ఆవేదన, మంత్రి హామీ**

మంత్రి లోకేశ్ ను కలిసిన వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, ఆయన సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామకృష్ణారెడ్డి తమ గోడును వెళ్లబోసుకున్నారు. బాలకోటిరెడ్డి హత్య జరిగిన తీరును, ప్రస్తుత ఆరోగ్య, ఆర్థిక పరిస్థితులను వారు మంత్రికి వివరించారు. హత్య కేసులో నిందితులు ఇంకా స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు విచారణను వేగవంతం చేసి, దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని వారు లోకేశ్ ను కోరారు. తాము ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఉపాధి హామీ, గృహ నిర్మాణ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, నివాసం ఉంటున్న ఇల్లు కూడా తాకట్టులో ఉందని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

స్పందించిన మంత్రి నారా లోకేశ్, వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల విడుదలకు కృషి చేయడంతో పాటు, పార్టీ తరపున ఇంటి తాకట్టును విడిపిస్తానని మాట ఇచ్చారు. హత్య కేసు నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. “వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో దాడులను ఎదుర్కొని నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్య వంటివారే మనకు స్ఫూర్తి. మీ కుటుంబానికి ఇంటి పెద్దకొడుకుగా నేను బాధ్యత తీసుకుంటాను” అని వారికి ధైర్యం చెప్పారు. మంత్రి లోకేశ్ తమకు అండగా నిలవడం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

**బాలకోటిరెడ్డి సేవలు, హత్యోదంతం**

అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి సుమారు నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, అప్పటి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండదండలతో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు ఇంట్లో నిద్రిస్తున్న బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపినట్లు ఆరోపణలున్నాయి. ఈ హత్యకు ఆరు నెలల ముందు కూడా ఆయనపై కత్తులతో దాడికి విఫలయత్నం జరిగింది. తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని కుటుంబ సభ్యులు గతంలో తెలిపారు.

## ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్పవరం యోగా

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతారని చెప్పారు. నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తామన్నారు. జూన్ 21న ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ 5 లక్షలమందితో కార్యక్రమం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్ర వెబ్ సైట్ ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

**యోగాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఘనతే మోదీదే**

యోగా అనేది మన దేశానికి వారసత్వంగా వస్తోంది. భారతీయ జీవన విధానంలో ఒక భాగం. దీనికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చింది ప్రధాని మోదీయే. ఒకప్పుడు ప్రపంచంలో ఎక్కడెక్కడి నుంచో వచ్చి మన దేశంలో చదువుకునేవారు. రానురాను విదేశీ దాడులతో అంతా కనుమరుగైంది. మళ్లీ ఇప్పుడు యోగా విలువ ప్రపంచానికి తెలిసేలా ప్రధాని మోదీ చేశారు. 2014 డిసెంబర్ లో యునైటెడ్ నేషనన్ జనరల్ అసెంబ్లీ ఆమోదించి ప్రపంచమంతా యోగా దినోత్సవం జరపాలని నిర్ణయించింది. యోగా అనేది ఒక ప్రాంతానికో, ఒక మతానికో సంబంధించినది కాదు. మనిషి జీవితంలో మెరుగైన జీవన ప్రమాణాలకు నాంది యోగా. నేటి ఆధునిక యుగంలో అందరూ పరుగులు పెడుతున్నారు. టెక్నాలజీతో ఒత్తిడికి గురవుతున్నారు. ప్రతి దానికీ టెన్షన్ పడుతున్నారు. లైఫ్ మెకానికల్ గా మారుతోంది. వీటన్నంటిని నుంచి ఉపశమనం రావాలంటే యోగా ఒక్కటే మార్గం.

**ఏపీ చరిత్రలో నూతన అధ్యయనం**

రికార్డు సృష్టించేలా నేటి నుంచి నెలరోజుల పాటు యోగాంధ్ర-2025 నిర్వహిస్తాం. ఫోటోల కోసమో, ఈవెంట్ల కోసమే చేసే కార్యక్రమం కాదు. నెల మొత్తం పలు కార్యక్రమాలు నిర్వహించి యోగాపై ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని నిర్ణయించాం. విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 5 లక్షల మందితో ఉదయం 7 నుంచి 8 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తాం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్లమందికి తగ్గకుండా కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 10 లక్షలమందితో యోగా కోర్సులు చేయించి వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయాలని నిర్ణయించాం. సముద్రం పక్కన ఇలాంటి యోగా నిర్వహించడం అరుదైన విషయం. సముద్ర తీరాన, ప్రకృతి ఒడిలో జరిగే ఈ కార్యక్రమం ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

**యోగాపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం**

జూన్ 21న యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతున్నందున మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం చేస్తుంది. పలు యూనివర్సిటీలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల్లోని వాలంటీర్లు, మహిళలు, వృద్ధులు, పోలీసులు, ఉద్యోగులు యోగా దినోత్సవంలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి ధ్రువపత్రాలు కూడా అందజేస్తాం. పట్టణాలు, నగరాల నుంచి గ్రామస్థాయి వరకూ యోగాభ్యాసన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాని మోదీ ప్రపంచమంతా యోగాను ప్రమోట్ చేస్తున్నప్పుడు మనకూ బాధ్యత ఉంటుంది కదా. ఎలక్ట్రానిక్, ప్రింట్, సోషల్ మీడియా కూడా చొరవ తీసుకుని యోగాను ప్రమోట్ చేయాలి. మంచి కంటెంట్ తో ఆర్టికల్స్ రాయాలి. మంచి వీడియోస్ తయారుచేయాలి. మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగాతో అసోసియేట్ చేసుకుని 2 వేలమంది యోగా శిక్షకులను తయారుచేస్తాం. యోగా ప్రాముఖ్యత తెలిపేలా స్కూల్ సిలబస్ లో పెడతాం.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యం. మన సమస్యలకు చక్కటి పరిష్కారం యోగా. అందరూ రోజూ ఒక గంట ప్రాణాయామం, ఆసనాలు, మెడిటేషన్ చేయాలి. వీటిని ప్రాక్టీస్ చేస్తే ఒత్తిడి మాయమై పనిని ఎంజాయ్ చేస్తారు. యోగా కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా, పతంజలి, బ్రహ్మ కుమారీస్ ఇలాంటి అసోసియేషపోలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. వీరితో నేను ఎన్నో ఏళ్లుగా అసోసియేట్ అవుతున్నారు. అప్పట్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, ఈషా సద్గురు వాసుదేవ్ తో ఐఏఎస్ , ఐపీఎస్, మంత్రులకు నేను క్లాసులు పెట్టించాను. బ్రహ్మకుమారీస్ ప్రపంచమంతా యూనిట్లు పెట్టారు... అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి సత్యకుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్ లో చనిపోయింది నంబాల కేశవరావే...

# కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటన

- మొదటి పేజి తరువాయి

“నక్సలిజం నిర్మూలన దిశగా సాగుతున్న పోరాటంలో ఇదొక మైలురాయి లాంటి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా భావించే నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా ఉన్నారు” అని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో, పార్టీ ప్రధాన కార్యదర్శి స్థాయి నేత మరణించడం ఇదే మొదటిసారని అమిత్ షా తెలిపారు. భద్రతా దళాల సాహసోపేత చర్యలను ఆయన అభినందించారు

. “ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కలిపి 54 మంది నక్సలైట్లు అరెస్టు కాగా, 84 మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది” అని అమిత్ షా తన ఎక్స్ పోస్టులో వివరించారు.

## భయపెట్టి పాలించాలనుకుంటున్నారు...

# మద్యం కుంభకోణం జరగలేదు

- మొదటి పేజి తరువాయి

అవివేకమని ఆయన మండిపడ్డారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరిగిన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ తీరును తప్పుబడుతూ మిథున్ రెడ్డి పలు కీలక ఆరోపణలు చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నిలిపివేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి, ప్రజల దృష్టిని మరల్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే వాహనాలను రద్దు చేయడం సరైన చర్య కాదని హితవు పలికారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి మద్యం కుంభకోణం జరగలేదని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కట్టుకథలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, మద్యం కుంభకోణం జరిగిందంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న ప్రచారమేనని కొట్టిపారేశారు. అనంతపురం జిల్లాలో గ్రామీణాభివృద్ధికి సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు అందే విదేశీ నిధులను నిలిపివేయడం దుర్మార్గమైన చర్య అని మిథున్ రెడ్డి అన్నారు. దీనివల్ల ఎంతోమంది పేదలకు అందే సాయం ఆగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు లైనింగ్ పనుల విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన సూచించారు. ఈ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తగవని అభిప్రాయపడ్డారు.

## యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం

- మొదటి పేజి తరువాయి

సంస్థలకు ముందుగానే కీలక సమాచారాన్ని అందించి అప్రమత్తం చేస్తుంది.

డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ లో భాగంగా అభివృద్ధి చేసిన ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ, ఏదైనా మొబైల్ నంబర్‌కు డిజిటల్ పద్ధతిలో డబ్బు పంపేటప్పుడు ఆ నంబర్‌తో ముడిపడి ఉన్న ఆర్థిక మోసాల ప్రమాదాన్ని తెలియజేస్తుంది. దీనివల్ల సైబర్ రక్షణ మరింత పటిష్టమవడంతో పాటు, ధృవీకరణ ప్రక్రియలు మెరుగుపడతాయని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక మొబైల్ నంబర్ ఆర్థిక మోసాలకు పాల్పడే అవకాశం ఎంత ఉందనేదాని ఆధారంగా దానికి ‘మధ్యస్థం’, ‘అధికం’ లేదా ‘అత్యంత అధికం’ అనే రిస్క్ కేటగిరీలను ఈ ఎఫ్ఆర్ఐ నిర్ధారిస్తుంది.

దేశవ్యాప్తంగా 90 శాతానికి పైగా యూపీఐ లావాదేవీలు నిర్వహిస్తున్న ఫోన్‌పే, పేటీఎం, గూగుల్ పే వంటి ప్రముఖ యూపీఐ వేదికలు ఇప్పటికే ఈ డీఐపీ హెచ్చరికలను తమ వ్యవస్థలలో అనుసంధానించుకునే ప్రక్రియను ప్రారంభించాయి. ఒక ప్రముఖ యూపీఐ సంస్థ, అనుమానిత లావాదేవీల విషయంలో కొంత జాప్యం చేస్తూ, వినియోగదారులకు హెచ్చరికలు పంపి, వారి అనుమతి తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇతర బ్యాంకులు కూడా ఈ సమాచారాన్ని సైబర్ మోసాల నివారణకు చురుగ్గా వినియోగిస్తున్నాయని పేర్కొంది.

దేశంలో యూపీఐ చెల్లింపులు అత్యంత ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో, ఈ కొత్త వ్యవస్థ లక్షలాది మంది పౌరులను సైబర్ మోసాల బారిన పడకుండా కాపాడగలదని భావిస్తున్నారు. అనుమానిత మోసాలపై టెలికాం, ఆర్థిక రంగాల్లో త్వరితగతిన, సమష్టిగా చర్యలు తీసుకోవడానికి ఎఫ్ఆర్ఐ వీలు కల్పిస్తుంది. సైబర్ నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలిన, పునఃపరిశీలనలో విఫలమైన, నిర్దేశిత పరిమితులను మించిన మొబైల్ నంబర్ల జాబితాను టెలికాం శాఖకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రమం తప్పకుండా సంబంధిత సంస్థలతో పంచుకుంటుంది. ఈ నంబర్లను కూడా సాధారణంగా ఆర్థిక మోసాలకు ఉపయోగిస్తుంటారు. ఏదైనా అనుమానిత మొబైల్ నంబర్‌ను గుర్తించిన వెంటనే, దానిపై విశ్లేషణ జరిపి, ఆర్థిక రిస్క్ స్థాయిని నిర్ధారించి, ఆ సమాచారాన్ని డీఐపీ ద్వారా అన్ని భాగస్వామ్య పక్షాలకు ఎఫ్ఆర్ఐ తక్షణమే తెలియజేస్తుంది. టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి, జాతీయ స్థాయిలో సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అమలు చేయడానికి, భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయడానికి టెలికాం శాఖ కట్టుబడి ఉందని, తద్వారా పౌరులందరికీ సురక్షితమైన టెలికాం వాతావరణాన్ని కల్పిస్తామని డాట్ స్పష్టం చేసింది.

## కేంద్రం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు

- మొదటి పేజి తరువాయి

స్పష్టం చేశారు. కార్మికులను తొలగిస్తూ, ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. ‘ఆంధ్రుల హక్కు - విశాఖ ఉక్కు’ నినాదాన్ని కాంగ్రెస్ పార్టీ మరోసారి బలంగా వినిపిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే స్టీల్ ప్లాంట్ స్థాపించబడిందని, ఆ సమయంలో లాభాల బాటలో నడిచిందని వైఎస్ షర్మిల గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే “కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చిది చేయాలి” అన్న చందంగా ప్లాంట్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే ఉద్యోగాలను తొలగించడం, ప్లాంట్‌కు అవసరమైన ముడి సరుకు అందకుండా చేయడం, సొంత గనులు కేటాయించకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్లాంట్‌ను ఉద్ధరించేందుకు రూ.11 వేల కోట్లు ఇచ్చిందన్న ప్రచారం పూర్తిగా అబద్ధమని, ఇచ్చినట్లే ఇచ్చి అందులోంచి రూ.8 వేల కోట్లను బ్యాంకు రుణాల కింద వెనక్కి తీసుకున్నారని ఆమె వివరించారు. మిగిలిన రూ.3 వేల కోట్లు ఇవ్వాలంటే ఏకంగా 5 వేల మంది ఉద్యోగులను తొలగించాలని షరతు పెట్టారని, ఇది ప్లాంట్‌ను అదానీ వంటి వారికి కట్టబెట్టే కుట్రలో భాగమేనని షర్మిల ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తోందని వైఎస్ షర్మిల మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు ఇది న్యాయంగా ఉందా అని ఆమె ప్రశ్నించారు. “ప్రధాని మోదీకి మీరు ఊడిగం చేస్తున్నారా? కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? మోదీతో లాలూచీ పడ్డారా? లేక ఈ కుట్రలో మీరూ భాగస్వాములా?” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనిత

- మొదటి పేజి తరువాయి

న్ని పురస్కరించుకుని జూన్ 21వ తేదీన విశాఖ సాగర తీరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తదితర ఉన్నతాధికారులతో కలిసి హోంమంత్రి అనిత బీచ్ రోడ్డులో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్లను ఆమె కూలంకషంగా పరిశీలించారు. యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆమె కోరారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా


# దసరాకు లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు

- విశాఖలో సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రణాళిక లు సిద్ధం చేయాలని దిశా నిర్దేశం
- భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ కు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలి
- భోగాపురం ఎయిర్ పోర్ట్ అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించాం, వాటిలో 15 రోడ్లు పూర్తి త్వరలో అవుతాయి.
- జాతీయ రహదారి సంస్థ తో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తాం
- ఈ దసరా కి టిడ్కో ఇల్లు లబ్దిదారులకు అందించేలా చర్యలు.
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి .నారాయణ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 21** : భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అయ్యేలా పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలని అధికారులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి .నారాయణ ఆదేశించారు. బుధవారం ఉదయం వీఎంఆర్డీఏ కార్యాలయం తొమ్మిదవ ఫ్లోర్ నందు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి .నా రాయణ, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ. మంత్రి కొండ పల్లి శ్రీనివాస్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ లతో కలసి నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, అధికా రులతో సమీక్షా సమావేశం నిర్వహించారులి
సమీక్ష సమావేశ అనంతరం నగర అభివృద్ధి, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై ప్రజా ప్రతిని ధులు, అధికారులతో సమీక్షా సమావేశంలో చర్చించిన పలు అంశాలకు సంబంధించిన వివరాలను పత్రికా ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి .నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ భోగాపురం ఎయిర్ పోర్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి అవుతుందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ ను అనుసంధానం చేస్తూ 22 రోడ్లు ప్రతిపాదించా మని, వాటిలో 15 రోడ్లు పూర్తి అవుతున్నాయ ని తెలిపారు. మిగిలిన ఆరు రోడ్లు కు సంబంధం చి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జాతీ య రహదారి సంస్థతో సమన్వయం చేసుకుని నూతన రోడ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. టిడ్కో ఇల్లు 2014-2019 మధ్య 7 లక్షల ఇళ్లు ప్రతిపాదించామని, గత ప్రభుత్వం 2 లక్షలు ఇల్లు కూడా పూర్తి చెయ్యలేక పోయిందని చెప్పారు. టిడ్కో ఇల్లు పూర్తి చేయాలి అంటే సుమారు ఏడు వేల కోట్లు కావాలని, ఎంతటి ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇల్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారన్నా రు. ఈ దసరాకి లబ్దిదారులకు టిడ్కో ఇల్లు అందిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి మంచి నీరిచ్చేలా 2021 లో అమృత పథకం కోసం కేంద్రం నిధులిస్తే, గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేనందున ఆ నిధులు వెనక్కి వెల్లి పోయాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబా బు కేంద్రంతో మాట్లాడి మళ్ళీ నిధులు వచ్చేలా చేశారని, 834 కోట్ల పనులు అమృత్ పథక కోసం నిర్దేశించామని చెప్పారు. రాబోయే కొద్ది నెలల్లో అమృత్ పథకం ద్వారా సర్ఫేస్ వాటర్ వస్తుందన్నారు. విశాఖ మెట్రో కు సంబంధించి అక్టోబర్ నెలలో పనులు మొదలుపెడతామని స్పష్టం చేశారు. డబుల్ డెక్కర్ మెట్రో కింద డిపి అర్ ఇచ్చామని తెలిపారు. కోటి మంది ప్రజానీ కం ఉన్న హైదరాబాద్ కు రింగ్ రోడ్డు ఉంది. అదే తరహాలో విశాఖలో సెమీ రింగ్ రోడ్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికా రులను ఆదేశించామన్నారు, వీఎంఆర్డీఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్, వీఎమ్ఆర్డీఏ అండ్ వి కె పి సి పి ఐ ఆర్ యు డి ఎ- విశాఖపట్నం-కాకినాడ పెట్రోలియం, కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ ఇన్వెస్ట్మెంట్ రీజన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మెట్రోపాలిటన్ జర్నిడిక్షన్ మ్యాప్, రీ విజిటింగ్ మాస్టర్ ప్లాన్ 2041 సంబంధించి అంశాలు , ఎక్స్టెండెడ్ ఏరియా కీలక అంశాలు, స్టేటస్ ఆఫ్ కె పి సి పి ఐ ఆర్ యు డి ఎ మాస్టర్ ప్లాన్ 2041, ఎంఐజి లేఔట్లు , ప్రతిపాదిత వి.ఎం.ఆర్.డి.ఏ కొత్త లేఔట్స్ అంశాలు, మాస్టర్ ప్లాన్ ప్రయారిటీ రోడ్స్ , తీర ప్రాంత కోత ప్రాజెక్టు లకు సంబంధించిన అంశాలు, కైలాసగిరి , ఋషి కొండ సమగ్ర అభివృద్ధి , వాల్యూ క్యాప్చర్ ఫైనాన్స్ ద్వారా భోగాపురం నుండి రాంబిల్లి వరకు ఇంప్లిమెంటేషన్ ఆఫ్ 4/6/8 రోడ్డు లెన్స్ యాక్సిస్ సెమీ రింగ్ రోడ్డు అంశాలు పై చర్చించ డం జరిగిందని మంత్రి తెలిపారు. పలుగురు శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలు తాగునీ టికి ఇబ్బంది లేకుండా జీవీఎంసీ వాటర్ పైప్లై న్లు పనులు పూర్తి చేయాలని, నీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలని, కొండవాలు ప్రాంతాల్లో వ్యర్థాలు తరలించే వాహనాలు, పుష్ కార్ట్ లు సరిపడనంతగా లేనందున పారిశుద్ధ్య పనులకు ఇబ్బంది కలుగుతున్నందున వాటి సంఖ్యను పెంచాలని, 2014 లో పేదల ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం పేదల నుండి డీడీలు కట్టించుకు న్నదని వారికి ఇళ్ల స్థలాలను మంజూరు చేసి వారికి అందించాలని , ఉత్తరాంధ్ర ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలు సంబం ధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిం చాలని మున్సిపల్ మంత్రిని శాసనసభ్యులు కోరారు. ఇది ప్రజా ప్రభుత్వమని. ప్రజా ప్రతిని ధులను, అధికారులను సమావేశపరచి ఉత్త రాంధ్ర అభివృద్ధి, పలు ప్రాజెక్ట్ పై మాట్లాడడం జరిగిందని, ముఖ్యంగా సింహాచలం స్థలాలకు సంబంధించిన సమస్యలను, అనకాపల్లి ల్యాం డ్ పూలింగ్, బీచ్ కారిడార్, స్టీల్ ప్లాంట్ 6 లైన్స్, వీఎంఆర్డీఏ ద్వారా చేపడుతున్న పలు ప్రాజెక్టు లకు సంబంధించి చర్చించినట్లు మంత్రి తెలి పారు. ఇక నుండి నెలకోసారి అయిన రివ్యూ మీటింగ్ నిర్వహించి ఉత్తరాంధ్ర అభివృద్ధి పనులపై సమీక్షించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, విజయన గరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, వీఎమ్ఆర్డీఏ కమిషనర్ కె. ఎస్ విశ్వనాథన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ సంపత్ కుమార్, ఏపీ ఈపీడీసీఎల్ ఎండి పృథ్వీ తేజ్, నగర మేయర్ పీలా శ్రీనివా స్, విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశె ట్టి అప్పలనాయుడు, ప్రభుత్వ విప్ గణబాబు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, కొణతాల రామకృష్ణ, వంశీకృష్ణ శ్రీనివా స్, పంచకర్ల రమేష్ బాబు, అతిథి గజపతిరా వు, లోకం మాధవి, కె లలిత కుమారి, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మ న్లు, డిప్యూటీ మేయర్ గోవిందరాజు, జిల్లా రెవె న్యూ అధికారి భవాని శంకర్, జిల్లా అధికారు లు, పాల్గొన్నారు.


## విశాఖ ఉక్కు కార్మికుల ఆమరణ దీక్షలో,ఏపీ పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు


**మద్దతు గా కాంగ్రెస్, పెండ్లి మర్రి మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా**



**గాజువాక :పెన్ పవర్ ,మే 21**:విశాఖపట్నంలో ఏపీ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్.షర్మిలా రెడ్డి ఉక్కు కార్మికుల కోసం చేస్తున్న ఆమరణ దీక్షలో కడప జిల్లా కాంగ్రెస్ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్.మహబూబ్బాషా.పాల్గొన్నారువిశాఖ దీక్ష శిబిరం నుండి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ. విశాఖ ఉక్కు యజ మాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని డిమాండ్ల సాధన పై కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలను కూడా చేపట్టకపోవడం కార్మికులసమస్యల నుపరిష్కరిం చకపోవడంచాలాదురదృష్టకరం .కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణమనిఅన్నారు .స్వర్గీయ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆ మహానేత బిడ్డ మా అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసమని వారి న్యాయమైన కోరికలు తీర్చాలని దీక్ష చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని ఏపీ పిసిసి రాష్ట్ర,అధ్యక్షురాలు నిరూపించిందన్నారు .కాంగ్రెస్ పార్టీ పక్షాన విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి డిమాండ్ చేస్తూ. తక్షణమే తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా డిమాండ్ చేశారు.

## పేట్రేగిపోతున్న మద్యం సిండికేట్




- యథేచ్ఛగా అధిక ధరలకు అమ్మకాలు
- బెల్ట్ షాప్ లకు వేలం పాటలు.
- బార్లను మైమరిపిస్తున్న గ్రీన్ రూమ్లు

**గొలుగొండ, పెన్ పవర్ (మే 21)** :గొలుగొండ మండలంలో మద్యం సిండికేట్ పేట్రేగిపోతున్నారు. మద్యం షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్లను మైమరిపించేలా వైన్ షాపులు నిర్వహిస్తున్నప్పటికీ పోలీసులు కానీ ఎక్సైజ్ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలు కలిగిస్తుంది. అంతేకాకుండా ప్రతి బాటిల్ పైన 10 నుండి 30 రూపాయలు వరకు అధికంగా అమ్ముతున్నప్పటికీ, వీరిని అధికారులు వెనకేసుకొస్తున్న తీరు విస్మయం కలిగిస్తుంది. మండలంలో పలు గ్రామాల్లో బెల్ట్ షాప్ లు నిర్వహణకు వేలం పాటలు నిర్వహించి మరీ బెల్ట్ షాపులను అప్పగిస్తున్నారు. అధిక ధరకు అమ్ముకోవచ్చని గ్రామంలో మరొకరు ఎవరు అమ్మకుండా ఉండడం కోసము నిర్వహించిన ఈ పాట ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అన్న ఉద్దేశంతో పలువురు స్థానికులు పోటీ పడుతున్నారు. సిండికేట్ వ్యాపారులు తమకున్న అంగ బలంతో ప్రభుత్వ ఆదేశాలను తుంగలోకి తొక్కి స్వేచ్ఛగా బార్ అండ్ రెస్టారెంట్ల వలె గ్రీన్ రూమ్లు ఏర్పాటు చేసి లిక్కర్ బాటిల్ మీద ఉన్న రేటును పెంచి అధిక ధరకు అమ్ముతున్నారు.
ఎక్సైజ్ శాఖ ప్రభుత్వానికి ఆదాయం తేవాలనే ఉద్దేశంతో పనిచేస్తే, పోలీసులు మాత్రం అడపాదడపా దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. అయితే పోలీసులు పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే ప్రతి గ్రామంలోనూ రెండు మూడు బెల్ట్ షాపులు దర్శనమిస్తాయని, నామమాత్రంగా కాకుండా నిబద్ధతతో పని చేయాలని పలువురు కోరుతున్నారు. బార్లను మైమరిపించేలా మద్యం సిండికేట్ ప్రతి షాపు దగ్గర సిట్టింగ్ రూములు ఏర్పాటు చేసి మాంసము ఇతర తినుబండారాలు మద్యం రాయుళ్ళ కు అందుబాటులో ఉంచుతూ సకల ఏర్పాట్లు చేస్తు మద్యం ప్రియులను ఆకర్షిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అందరికీ నాణ్యమైన మద్యం అందాలనే లక్ష్యాన్ని తుంగలోకి తొక్కుతున్నప్పటికీ, అధికారులు మౌనంగా ఉండటం విచారకరం. ప్రభుత్వ నిబంధనలతో మేము నష్టపోతుంటే, అధికారుల మామూళ్ళు కూడా మేము సంపాదించాలని పేరు చెప్పని సిండికేట్ సభ్యుడొకరు వాపోయారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ పెద్దలు హెచ్చరిస్తుండగా, అందుకు విరుద్ధంగా క్షేత్రస్థాయిలో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో దాడులు చేసి బెల్టుషాపులను అదుపు చేస్తారని మహిళలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆంధ్రా-ఛత్తీస్ఘడ్ సరిహద్దుల్లో భారీ ఎన్కౌంటర్

- 28 మంది మావోయిస్టులు హతం - కేంద్ర కమిటీ కార్యదర్శి బసవరాజ్ మృతి
- నారాయణ్పూర్ అటవీ ప్రాంతంలో మంగళవారం నుంచి గాలింపు
- బుధవారం ఉదయం 8 గంటల నుంచి తీవ్ర ఎదురుకాల్పులు
- బసవరాజ్ మృతిని ధ్రువీకరించిన హెూం మంత్రి అమిత్ షా
- మరికొంతమంది మావోయిస్టు అగ్రనేతలు కూడా హతం..?
- పోలీసులు అప్రమత్తం %-% సరిహద్దు ప్రాంతాల్లో వాహన తనిఖీలు ముమ్మరం
- గంగన్న హతం
- కేంద్ర కమిటీ కార్యదర్శిగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న మృతి.
- మౌలిక కదలికలపై నిఘా,
- మావోయిస్టుల కదలికలపై అప్రమత్తమైన పోలీసులు, ముందస్తు గాలింపు చర్యలు.
- వాహనాల తనిఖీలు
- సీలేరు పోలీస్ ఎస్సై రవీంద్ర నేతృత్వంలో చెక్పోస్టుల వద్ద వాహనాల ముమ్మర తనికీలు
- సీఆర్ఫ్, సివిల్ పోలీసుల సమిష్టి చర్య
- ఘటన స్థలానికి చేరిన బలగాలు, పరిసర ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగింపు.

**క్రైమ్ బ్యూరో/ జీకే వీధి/ సీలేరు/ పెన్ పవర్ న్యూస్ నెట్ వర్క్ మే 21**:ఆంధ్రప్రదేశ్ - ఛత్తీస్ఘడ్ సరిహద్దుల్లో బుధవారం ఉదయం నుంచి ఘోర ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. మద్ అటవీప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై అప్రమత్తమైన పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా మంగళవారం నుంచే గాలింపులు ప్రారంభించారు. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి.
ఈ ఎన్కౌంటర్లో ఇప్పటివరకు 28 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ విషయాన్ని నారాయణ్పూర్ పోలీసులు అధికారికంగా ధృవీకరించారు. అంతేకాదు, మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, మిలిటరీ కమిషన్ చీఫ్ అయిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ అలియాస్ గంగన్న కూడా మృతిచెందినట్లు సమాచారం. ఈ విషయం హెూంమంత్రి అమిత్ షా కూడా ధృవీకరించారు.
పోలీసుల సమాచారం మేరకు, ఈ ఎదురుకాల్పుల్లో మరికొంతమంది మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉండే అవకాశముంది. ఘర్షణ ఇంకా కొనసాగుతుండడంతో, మరింత సమాచారం వెల్లడికావాల్సి ఉంది.



వాహన తనికీలు, అపరిచితులపై నిఘా ఎన్కౌంటర్ నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సీలేరు పోలీస్ ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో చెక్పోస్టుల వద్ద వాహన తనికీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఐటీఐ కూడలి, జెన్కో చెక్పోస్ట్ వద్ద పోలీసులు వాహనాల రికార్డులు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. అపరిచితుల అడ్రెస్లు నిశితంగా తనిఖీ చేసి, అనుమానం లేకపోతే వదిలిపెడుతున్నారు.
ఈ తనిఖీల్లో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు భాగస్వామ్యమవుతున్నారు. ఎన్కౌంటర్ నేపథ్యంలో నిఘా చర్యలు మరింత కఠినతరంగా అమలవుతున్నాయి.

## ప్రతీ ఒక్కరూ ఆహార నియమాలు పాటించాలి





**కాజులూరు, పెన్ పవర్, మే 21**: ఆహారనియమాలపై ప్రజలు తగిన శ్రద్ధ వహించాలని ప్రముఖ వైద్య నిపుణులు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ డి శ్రీకాంత్ అన్నారు. బుధవారం గొల్లపాలెంలోని పీఎంపీ అసోసియేషన్ భవనంలో కాజులూరు,కరప మండల యూనిట్ అధ్యక్షుడు జేవివి సూర్యనారాయణ అధ్యక్షతన పలు వ్యాదులపై వైద్యులచే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రేగులలో వచ్చే క్యాన్సర్ వ్యాధులు, లివర్,గాల్బ్లేడర్ వ్యాధులపై అవగాహన కల్పించారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సానా ప్రవీణ్ మాట్లాడుతూ కిడ్నీ సంభందిత వ్యాధులు, డయాబెటిక్ ,హైపర్ టెన్షన్ వల్ల కిడ్నీ పనితీరులో వచ్చే తేడాలపై పీఎంపీ వైద్యులు, స్థానికులకు పలు సూచనలు చేశారు. అనంతరం అవగాహన కల్పించిన వైద్యులకు పీఎంపీ అసోసియెషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కెఎస్ ప్రసాద్, రాష్ట్ర నాయకుడు కేఎస్ఎన్ బాబు. మండల కార్యదర్శి రాకధిటి వినయక కుమార్, సంఘం రాష్ట్ర నాయకులు కె ఎస్ ఆచార్యులు, మండల గ్రామాలకు చెందిన పలువురు పీఎంపీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# 24వ రోజుకు చేరిన.%ఖూౄవీజూూ%- ఆంధ్రప్రదేశ్ మెడ్ లెవెల్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్. నిరవధిక.సమ్మె.

- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా.24 రోజులుగా నిరవధిక సమ్మె సాక్షాత్తు ఐటీడీఏ ఎదుట జరుగుతున్న అధికారులు కంటపడలేదా.....?
- గిరి మారు మూల గ్రామాలలో వైద్యం అందరి ద్రాక్షగా మిగిలిపోతుందా...?
- రెండు నెలలుగా జీతాలు లేకపోవడంతో కుటుంబ పోషణ మరియు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాలు ఆడుతున్న. సిహెచ్వోలు.






**హుకుంపేట పెన్ పవర్ మే 21:** అల్లూరి జిల్లా పాడేరు పట్టణంలో సాక్షాత్తు ఐటీడీ ఎదుట 24 రోజుల నుండి. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. ( సిహెచ్ఓ ) నిరువధిక సమ్మె చేస్తున్నారు. అయినా ఏ అధికారి కంట పడకపోవడం. హాస్యాస్పదంగా ఉందని. వారు మండిపడ్డారు. దాదాపు 8 అంశాల సాధన కొరకు వారు పోరాటం చేస్తున్నామని మీడియాకు తెలియజేశారు.

గిరి మారుమూల ప్రాంతాల్లో. సరిగ్గా రోడ్డు లేని ప్రాంతాల్లో గెడ్డలు వాగులు. కొండలు దాటుకొని అతి కష్టం మీద. సిహెచ్వోలు ఇంటింటికి వెళ్లి. ప్రజల యొక్క ఆరోగ్య స్థితిగమనాలు తెలుసుకొని. డాక్టర్లకు తెలియజేస్తూ. హాస్పిటల్ కు రాలేని రోగులకు. మందులు నేరుగా. వారి వద్దకే అందిస్తూ ఉంటారు. అయితే దాదాపు అల్లూరి సీతారామరాజు జిల్లాలో.

64 హాస్పిటల్ ఉండగా.

297 మంది సిబ్బంది ఉన్నారు.

అయితే వారు గత 24 రోజుల నుంచి సమ్మె కారణంగా విధులకు హాజరు కావడం లేదు. దీంతో మారుమూల ప్రాంతాలలో ఉన్న రోగులకు వైద్యం అందరి ద్రాక్షగా మారిందా అనే అనుమానాలు తావతీస్తున్నాయి.

ఇలా ఉండగా చాలా వరకు సబ్ సెంటర్లు అద్దె భవనంలో నడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అద్దె మరియు కరెంట్ బిల్లులు చెల్లించలేదని. వాటిని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ వారి జీతం నుంచే చెల్లించుకుంటూ వచ్చారని వారు అన్నారు. కొన్ని సబ్ సెంటర్లో అద్దె. మరియు కరెంట్ బిల్లులు చెల్లించకపోవడంతో భవన యజమానులు తాళాలు వేశారని వారు పోయారు.

8 అంశాలతో వారు సమ్మె చేస్తున్నారు.

1. ఆరు సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని
2. ఈపీఎఫ్ పునరుద్ధరణ చేయాలని
3. పాత బకాయిలు మరియు నిర్దిష్టమైన ఉద్యోగ భద్రత కావాలని
4. నిర్దిష్టమైన జాబ్ చార్ట్ కావాలని
5. ట్రాన్స్ఫర్ పాలసీ కావాలని
6. ఎఫర్స్ నుంచి మినహాయింపు
7. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సరిసమాన వేతనం 23% సవరణ చేయాలని
8. హెచ్ఆర్ పాలసీ మరియు ఇంక్రిమెంట్. ఎక్స్గ్రేషియా మరియు పితృత్వ సెలవులు మొదలకు సేవలు కొరకు సమ్మె చేయుచున్నారు.

# దేశం జోలికి వస్తే ప్రతి పౌరుడు ఒక సైనికులు అవుతాడు.

- ఆపరేషన్ సింధూర్ కు. దేశం మొత్తం సైన్యానికి అండగా ఉంది. అఖిలపక్ష నేతలు.




**హుకుంపేట పెన్ పవర్ మే 21:**పహాల్గం. ఉగ్రవాద చర్య పై.

భారత్ సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్. కు %చీణూ% మద్దతు ర్యాలీ. శరభ వేమన బాబు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మరియు మండల ఇంచార్జ్ సాంబయ్య బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ మద్దతు ర్యాలీని చేపట్టారు. హుకుంపేట మోదకొండమ్మ తల్లి గుడి వద్ద నుంచి హుకుంపేట పొలిమేర వరకు అఖిలపక్ష నేతకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. హుకుంపేట నడిబొడ్డున మనవహారం గా కూడుకొని. ఆపరేషన్ సిందూర్ లో వీరమరణం పొందిన సైనికులకు నివాళులు అర్పించారు. ఎన్డీఏ ప్రభుత్వం వారు కుటుంబాలకు అండగా ఉంటుందని వారు అన్నారు. అలాగే దేశం జోలికి వస్తే ప్రతి పౌరుడు ఒక సైనికుడు అవుతాడని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నేత శెట్టి లక్ష్మణుడు తులసి రావు మరియు సర్పంచ్ బాకూరు వెంకటరమణ. దారేలా సర్పంచ్ పాండురంగ స్వామి బిజెపి.జిల్లా మాజీ అధ్యక్షులు పాంగి రాజారావు బిజెపి నాయకులు దాసన్న జనసేన నాయకులు పరదాని సురేష్ బిజెపి యువమోర్చా నాయకులు మత్స్య కొండబాబు. మరియు అఖిలపక్ష నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవధాన్యాలతో అధికదిగుబడులు,ప్రజా ఆరోగ్యం సాధ్యం..






- కురుపాం శాసన సభ్యురాలు,
- ప్రభుత్వ విప్ టి. జగదీశ్వరి...

**కురుపాం ,పెన్ పవర్, మే- 21,**

నవ ధాన్యాలు తో అధిక దిగుబడులు తోపాటు ప్రజా ఆరోగ్యం సాధ్యం అవుతుందని కురుపాం ఎమ్మెల్యే జగదేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు నవధాన్యాల కిట్లను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే వారు పండించే భూములు పూర్తిస్థాయిలో సారవంతంగా ఉండడం వలన అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం కలుగుతుందని, అందుకు 20 నుంచి 30 రకాల విత్తనాల మిశ్రమం నవధాన్యాలను ఒక ఎకరానికి 15 నుంచి 25 కేజీలను వేసుకోవడంతో అధిక దిగుబడి సాధించడం సాధ్యపడుతుందని ఏ విధమైన రసాయనక ఎరువులు పురుగు మందులు వాడకుండా ప్రధాన పంటలకు అవసరమయ్యే అన్ని రకాల సూక్ష్మ స్థూల పోషకాలు సమృద్ధిగా లభిస్తాయన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించే ఆహార ఉత్పత్తులు వినియోగించడం వలన బిపి, షుగరు, క్యాన్సరు, రక్తహీనత ,మొదలగు వ్యాధులను రాకుండా కాపాడుకోగలుగుతారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. సంబంధిత ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందనన్నారు. నియోజకవర్గంలోని మొత్తం రైతులు వర్షాలు అనుకూలంగా పడుతున్నందున సకాలంలో నవధాన్యాలు వేసుకొని అధిక దిగుబడులు సాధించే దిశగా అడుగులు ముందుకు వేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం మరియు అనుబంధ శాఖల సమన్వయంతో కలిసి పని చేయడం వలన ఉత్తమ ఫలితాలు రైతులు సాధించడం జరుగుతుందన్నారు.

: రీజనల్ తిమోటిక్ లీడ్..( ఆర్. టి.ఎల్.) కే.ప్రకాష్ మాట్లాడుతూ రైతులు విత్తనాల కోసం ప్రైవేటు వర్తకులు, దళారులను నమ్మి మోసపోవద్దని, పండించిన పంటలలో కొంత భాగం విత్తనాలుగా ఉంచుకొని, ఇంటికి సరిపడిన ఆహార ఉత్పత్తులు వినియోగించుకోవడం, మిగిలిన పరిమాణం మార్కెట్ చేసుకోవడం అలవర్చుకోవాలని ఏ విధమైన కల్తీ లేని మరియు దిగుబడులు రాని విత్తనాల నుంచి మనం కాపాడుకోవాలంటే మన విత్తనమే మంచి విత్తనముగా ఇంటి వద్ద నిల్వ చేసుకోవాలని మరియు ప్రతి ఒక్కరు కూడా కిచెన్ గార్డెన్ వేసుకోవడం కుటుంబ ఆహార భద్రత సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, ఎం పి డి ఓ జే. ఉమామహేశ్వరి వెంపటాపు భారతమ్మ, రస్తా కుంటుబాయ్ తెలుగుదేశం అధ్యక్షులు పత్తికి మాసయ్య, ఈఓపిఆర్డి వెంకట్ నాయుడు, ఏపిఎం బి. వెంకట్, యన్ . ఎఫ్.ఎ జి. అన్నపూర్ణ, దేవి ప్రసాద్, మాస్టర్ ట్రైనర్ బి .శ్రీరామ్ సీసీ శ్రీనివాసరావు, విహెచ్ఎ మౌనిక, నరేష్ గంగాధర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మంత్రి పి. నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసిన నగర మేయర్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ మే 21 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు బుధవారం రాష్ట్ర పురపాల క, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి. నారాయ ణ ను వి ఎం ఆర్ డి ఏ కార్యాలయంలో మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించా రు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడు తూ బుధవారం వి.ఎమ్.ఆర్.డి.ఏ కార్యాల యంలో విశాఖ నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షకు విచ్చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభి వృద్ధి శాఖ మంత్రినీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించామని, అలాగే విశాఖ నగర అభివృద్ధికి అధిక శాతం నిధులు కేటా యించి నగర అభివృద్ధికి సహకరించాలని మే యర్ మంత్రి విజ్ఞప్తి చేసామని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి విశాఖ నగర అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని మేయర్ కు హామీ ఇచ్చారు.

# : ఇంటింటికి రేషన్ రద్దు ఆలోచన మానుకోవాలి..

- గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్



**కురుపాం/ పార్వతీపురం, పెన్ పవర్, మే -21,** ఇప్పటివరకు వాహనం ద్వారా ఇంటింటికి రేషన్ ఇచ్చే విధానం రద్దు ఆలోచన మాను కోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.

ఈ మేరకు రంజిత్ కుమార్ బుధవారం పార్వతీపురం లో మాట్లాడుతూ.

గిరిజన కొండ కొన మారుమూల గ్రామాల వారికి ఎంతగానో ఉపయోగ పడిన వాహనం ద్వారా ఇంటింటికి రేషన్ ఇచ్చే ప్రస్తుత విధానం రద్దు చేసి జూన్ నెల నుండి రేషన్ షాప్ కు వెళ్లి సరుకులు తెచ్చుకొనే విధానం తీసుకుని రావడం అశాస్త్రీయమైన ఆలోచన అని రంజిత్ కుమార్ అన్నారు.

గిరిజనులకు ఇది ఇబ్బందులకు గురిచేసే ఆలోచన అని ఆగ్రహం వ్యక్తం చేసారు.

కిలోమీటర్లు వెళ్లి రేషన్ తెచ్చుకొనే పరిస్థితి మళ్ళీ తేవటం మంచిది కాదని

ఈ ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం మాను కోవాలనిరంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.

# జంఝావతి సాధన సమితి ఏర్పాటు..





- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం
- అధ్యక్షులుగా చుక్క భాస్కరరావు..
- గౌరవ అధ్యక్షులుగా డా. డి. పారినాయుడు .
- ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు

**కురుపాం / పార్వతీపురం: పెన్ పవర్, మే -21:** దశాబ్దాలుగా రైతులను ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధన కోసం జంఝావతి సాధన సమితి ఏర్పాటు జరిగింది. బుధవారం పార్వతీపురం పట్టణంలోని ఏపీ ఎన్జీవో హోం లో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జంఝావతి సాధన సమితి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ డి.పారి నాయుడు, అధ్యక్షులుగా చుక్క భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులుగా ఈర్ల సంజీవ నాయుడు, చుక్క చంద్రరావు, కొల్లి సింహాచలం, మాన్యం రామకృష్ణ, మంత్రపూడి వెంకటరమణలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు, సవరపు రామారావు, పాలక రంజిత్ కుమార్, ఇవి నాయుడు, కార్యదర్శులుగా సిగడం భాస్కరరావు, తీళ్ళ గౌరీ శంకరరావు, నెల్లి లక్ష్మనాయుడు, అట్టాడ రవికుమార్ లు, ప్రచార కమిటీ కన్వీనర్లుగా వి.శ్రీహరి, మేడిశెట్టి రామచంద్రారావు, వలిరెడ్డి కృష్ణ, రాజాన చిన్నం నాయుడు, బలగ శంకరరావు, వావిలపల్లి విశ్వనాథం లు, కార్యాచరణ కన్వీనర్ గా మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, కో కన్వీనర్ గా జాగారపు ఈశ్వర ప్రసాద్, గవిరెడ్డి రఘు సత్య సింహా చక్రవర్తి, వంగల దాలినాయుడు లు, చీఫ్ అడ్వైజర్లుగా పి వి కే మణికుమార్, జగన్నాథ ప్రసాద్ రాయగురు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన జంఝావతి సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి, వలసలు పెరగడానికి జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడమే అన్నారు. జంఝావతి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి ఖాయమన్నారు. రాష్ట్రంలో ఒడిస్సాలో కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో జంఝావతి సమస్య తీరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్ట్ సాధన కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో కార్యాచరణ రూపొందించి, ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, పలువురు రైతులు, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పెద్దలు దేవుపల్లి సీతారాం పట్నాయక్, బొమ్మను పార్వతీశం, జి.జగన్నాథం నాయుడు, బి. నారాయణమూర్తి, బి. రాజారావు, రెడ్డి అప్పలనాయుడు, జి. అప్పలరాజు, తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు హఠత్తు మరణం.

- గుండె ఆగి కుప్పకూలిన తల్లి.





**డుంబ్రిగుడ, పెన్ పవర్,మే 21**:-కన్నపేకు తెంచుకొని అల్లారి ముద్దుగా పెంచుకున్న కుమారుడు హఠత్తు మరణంతో తల్లి గుండె కుప్పకూలిన హృదయ విదారక సంఘటన మండల కేంద్రంలోని సంతవలసలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు. సంతవలస గ్రామానికి చెందిన గొల్లోరి పండు (43) ఇంటి నుంచి బయలుదేరి బజారుకు వచ్చారు. జాతీయ రహదారికి ఆనుకుని చికెన్ దుకాణం ఎదురుగా హఠత్తుగా పడిపోయి ముక్కు, నోటి వెంట రక్తం కక్కుతూ కుప్పకూలి పోయారు. స్థానికులు 108కు సమాచారం అందించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు సిబ్బంది నిర్ధారించారు. విషయాన్ని తెలుసుకున్న బాధిత కుటుంబీకులు మృతదేహం వద్ద బోరుమన్నారు. మృతుడి తల్లి గొల్లోరి మొత్తి(65) కొడుకు మృతదేహం వద్ద చేరుకుని విలపిస్తూ కుప్పకూలిపోయింది. బాధితురాలిని స్థానిక పీహెచ్సీలో తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది సఫర్యాలు చేశారు. గుండెపోటుతో ఆమె మృతి చెందారని వైద్య సిబ్బంది నిర్ధారించడంతో కుటుంబీకులు బోరుమన్నారు. గంట వ్యవధిలోనే కుమారుడు, తల్లి మృతి చెందడంతో సంతవలసలో విషాదఛాయలు అలుముకుంది. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, బాల కుమార్తె ఉన్నారు.

# దుంబ్రిగుడలో ఆపరేషన్ సింధుర్ విజయవంతం ర్యాలీ.




**డుంబ్రిగుడ,పెన్ పవర్,మే 21:-** తిరంగా ర్యాలీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతికగా నిలుస్తుందని స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని మండల బిజెపి నాయకులతో ఆపరేషన్ సింధుర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సింధూర్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముజీబ్, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎనర్జీఎస్ సిబ్బంది, బిజెపి మండల అధ్యక్షుడు కామేశ్వరరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో కార్మికుల సమ్మెకు మద్దతుగానే షర్మిల నిరాహార దీక్ష



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, మే 21** :వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించడానికి వ్యతిరేకంగా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు.స్టీల్ ప్లాంట్ లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతో పాటు ఇతర డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని ఈ సందర్భంగా షర్మిల డి మాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. బు ధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారం భించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని స మ్మె చేస్తున్ కార్మికులకు ఆమె మద్దతు తెలిపా రు. 2021లో నాటి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకోగా.. అప్పటి నుంచి వైఎస్ షర్మిల దీక్ష చేస్తూనే ఉన్నారు. మే 6వ తేదీన ఒక్కరోజు నిరాహార దీక్ష చేసిన షర్మి.. బీజేపీ హయాంలో స్టీల్ ప్లాంట్ కు కష్టాలు వచ్చాయని విమర్శిం చారు. అదానీకి మేలు చేయాలని స్టీల్ ప్లాంట్ ను చంపేస్తున్నారని ఆమె ఆరోపించారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అని షర్మిల గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో ప్లాంట్లో 34 వేల మంది ఉద్యోగులు ఉంటే.11 సంవత్సరాల్లో కారణం లేకుండా అనేకమందిని తొలగించారని ఆరోపించారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్లో 20 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారన్నారు.

## యోగా దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు ఒక నెలపాటు యోగ సంబంధిత కార్యక్రమాలు కొనసాగుతాయని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివరించారు.యోగ వలన కలిగే ఉపయోగాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, కూటమి నాయకులు గొర్లె వీర వెంకట్, ముక్కలి రమేష్, కో ఆప్షన్ సభ్యులు దావూద్, జీకే వీధి పిహెచ్సి డాక్టర్ వినయ్,ఎంపీడీవో కార్యనిర్వాహక అధికారి ఇమ్మానియేల్, పంచాయతీ సెక్రటరీలు, పలు పాఠశాలల హెచ్ఎంలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అన్ని విధాలా అండగా ఉంటాం.

- చినగుడబ అగ్నిబాధితులను పరామర్శించిన కురుపాం ఎమ్మెల్యే



**కురుపాం/గురుగుబిల్లి, పెన్ పవర్, మే-21,** గురుగుబిల్లి మండలంలోని చినగుడబ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పెంకిటిళ్ళు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ , కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం గ్రామానికి చెందిన ఎం. కళావతి, సరస్వతి, భాస్కరరావుల ఇళ్లను పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులకు బియ్యం, చీరలు, 15000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వపరంగా సహాయం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఆమె వెంట గురుగుబిల్లి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ .



**విశాఖ దక్షిణం పెన్ పవర్, మే 21 :** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాల మేరకు 2025 జూన్ 21వ తేదీన విశాఖ నగరం వేదిక గా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు యోగాంధ్ర 2025 పేరున మే 21 నుండి 2025 జూన్ 21వ తేదీ వరకు విశాఖ నగరంలో యోగా కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో ... 2025 మే 21వ తేదీ బుధవారం ఆర్కే బీచ్ సమీపంలో విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా గల బహిరంగ ప్రాంగణంలో యోగాంధ్ర కార్యక్రమాలు లాంఛనంగా ప్రారంభమయ్యా యి. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని ప్రభుత్వ విప్ ,విశాఖ ట్టం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పీజీవీఆర్ నాయుడు, మండలి శాసనసభ్యులు వేపాడ చిరంజీవిరావు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్, చైర్మన్ యోగాంధ్ర 20 25 ఎమ్.ఎన్ . హరేంధిర ప్రసాద్,విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చీ, ఇతర జిల్లా అధికారులతో కలిసి మేయర్ యోగా క్రియలను చేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు.

## విశాఖకు ప్రపంచ పటంలో చెరిగిపోని ముద్ర సొంతం






- విశాఖ మహా నగరం ప్రాశస్త్యాన్ని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు
- యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో విప్ లు చిరంజీవి రావు, గణబాబు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- భాగస్వామ్యమైన నగర మేయర్ పీలా శ్రీనివాస్, సీపీ, జేసీ, డీఆర్వో ఇతర అధికారులు, యోగా శిక్షకులు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మే 21 :** అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన గుర్తింపు కలిగిన విశాఖ మహా నగరం ప్రాశస్త్యాన్ని, విశిష్ట తను, ఖ్యాతిని రెట్టింపు చేసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను అందరం కలిసి కట్టుగా నిర్వహిద్దామని, విజయవంతం చేద్దా మని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపుని చ్చారు. బుధవారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ వద్ద జరిగిన యోగాంధ్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు వేపాడ చిరంజీ వీరావు, గణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హ రేంధిర ప్రసాద్, నగర మేయర్ పీలా శ్రీనివాస్, జేసీ మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఇతర అధికారులు భాగస్వామ్యమై యోగా విశిష్టతను, ఆవశ్యకతను తెలుపుతూ వివిధ ఆసనాలు వేశారు. దీనిలో భాగంగా ముందుగా అందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తమ సందేశాలను అందించారు. అట్టహాసంగా జరిగిన ప్రారంభోత్సవ వేడుకలో చిన్నారులు వేసిన ఆసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విశాఖ వేదికగా ఈ వేడుక జరగటం గర్వకా రణం ఎమ్మెల్సీ చిరంజీవిరావు,విశాఖపట్టణం వేదికగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగటం మనందరికీ గర్వకారణమని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పేర్కొన్నారు. 2015 నుంచి యోగాను అంతర్జాతీయ దినో త్సవంగా సుమారు 177 దేశాలు జరుపుకుంటు న్నాయని, మద్దతు ఇస్తున్నాయని గుర్తు చేశా రు. యోగా ఎన్నో మానసిక రుగ్మతలకు, సమ స్యలకు విరుగుడులాంటిదని, అందరికీ మంచి ఆరోగ్యాన్ని అందించడానికి దోహదపడుతుం దని అన్నారు. దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జూన్ 21న జరిగే ఈ మహోత్తర కార్యక్రమాన్ని మనమంత కలిసికట్టుగా నిర్వ హించి విజయవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని, ఈ విజయం ఒక్క విశాఖకు, రాష్ట్రానికే కాదు దేశానికి ప్రపంచ స్థాయి రికార్డును అంది స్తుందని పేర్కొన్నారు.విశాఖకు ప్రపంచ పటంలో చెరిగిపోని ముద్ర సొంతం గణబాబు,ప్రపంచ నగరాల్లో విశాఖకు ఇప్పటికే ప్రత్యేక స్థానం ఉం దని, జూన్ 21న జరగబోయే వేడుకల ద్వారా ప్రపంచ పటంలో ఈ నగరానికి చెరిగిపోని ముద్ర సొంతమవుతుందని ప్రభుత్వ విప్ గణబాబు పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోజూ యోగా చేస్తారని, అందుకే వారు ఆరోగ్యంగా ఉంటున్నారని, ఉదయం నుంచి రాత్రి ఉత్సా హంగా ఉంటారని, ప్రజలందరూ కూడా ఈ ప్రక్రియను అనుసరించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అంతర్జాతీయ యోగా వేడుకలకు విశాఖను వేదికగా ఎంచుకోవటం చాలా సంతోషంగా ఉందని, ప్రపంచ దేశాలు విశాఖ వైపు చూస్తున్నాయని, అందరూ కలిసి కట్టుగా ఈ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని గణబాబు అన్నా రు.అందరినీ భాగస్వామ్యం చేస్తూ నెల రోజుల పాటు యోగా వేడుకలు జిల్లా కలెక్టర్ వేడుకలను రికార్డు స్థాయిలో నిర్వహించేందుకు అందరినీ సిద్ధం చేస్తున్నామని, దీనిలో భాగంగా టీఓటీలు కు, వారి ద్వారా మిగిలిన వారికి యోగా శిక్షణ లు అందించేందుకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా ద్వారా సర్టిఫికేట్లు అందజేసేందుకు, తదుపరి ప్రక్రియలు నిర్వహించేందుకు ప్రణాళి కలు తయారు చేశామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ప్రజలంతా ఈ నెల రోజులు జరిగే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కా వాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజ యవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ప్ర జలు, వివిధ సంస్థలు, మీడియా సహకారంతో రికార్డును సొంతం చేసుకోగలమని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు యోగా మంత్ లో భాగంగా శిక్షణలు, ప్రత్యేక యోగాలు.. జల యోగా, అధునాతన యోగా, అంధులకు నిర్వహించే యోగా వంటి ప్రక్రియలు నిర్వహి స్తామని, స్వర్ణాంధ్ర లక్ష్యాల్లో భాగంగా హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనకు చర్యలు తీసుకుం టామని పేర్కొన్నారు.షెడ్యూల్ ఇలా..మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు మాసోత్సవాలు జరుగుతాయని, జూన్ 21న ప్రధాన కార్యక్రమం జరుగుతుందని, దానిలో దేశ ప్రధాని, రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ప్రముఖులు భాగస్వామ్యం అవుతారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందిని, ఉత్తరాంధ్ర జిల్లాల పరిధిలో సుమారు 5 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సాగర తీరంలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి, భోగాపురం మీదుగా శ్రీకాకుళం వరకు వేదిక సాగుతుందని వివరించారు. మే 21 నుంచి జూన్ 15 వరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, జూన్ 16 నుంచి 21వ తేదీ వరకు గుర్తించిన ప్రాంతాల్లో డెమానిస్ట్రేషన్ ఉంటుందని స్పష్టం చేశారు. సాధారణ పరిపా లనా శాఖ అధికారులు, విద్యా, సచివాలయ, టూరిజం, ఐటీ, క్రీడా, ఆయుష్ తదితర ప్రము ఖ శాఖల కీలక భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. ప్రత్యేక వెబ్ సైట్, యాప్ రూపొం దించి అందుబాటులోకి తీసుకొస్తామని, రిజిస్ట్రే షన్ ప్రక్రియ జరుపుతామని వివరించారు. ప్రాథమిక దశలో అనగా మే 21 నుంచి 27వ తేదీ వరకు జిల్లాస్థాయిలో టీఓటీలను గుర్తించి శిక్షణ అందిస్తామని, 28వ తేదీ నుంచి మండల లెవల్ లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, జూన్ 04 నుంచి 16వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణలు అందిస్తామని కలెక్టర్ వివరించారు. మే 28 నుంచి జూన్ 03వ తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని, దానిలో భాగంగా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. జూన్ 16న ఫ్యామిలీ యోగా, 17న ప్రత్యేక యోగా, 18, 19వ తేదీల్లో ప్రత్యేక పోటీలు ఉంటాయని వివరించారు. అంతర్జా తీయ యోగా దినోత్సవ వేడుకలను విజయ వంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు.

## జీ.వీ.ఎం.సీ కమీషనర్ ను తక్షణమే భర్తీ చేయాలి.

- వందల కోట్ల అక్రమ టిడిఆర్ లు రద్దు చెయ్యాలి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 21 :** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కి జీవీఎంసీ జనసేన కార్పొ రేటర్ పీతల మూర్తి యాదవ్ వినతి జీవీఎంసీ కమిషనర్ ను వెంటనే నియమించాలి వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన వందల కోట్ల అక్రమ టిడిఆర్ లు రద్దు చెయ్యాలి నాలుగు నెలలుగా ఖాళీగా ఉన్న జీవీఎంసీ లో మున్సిపల్ కమిషనర్ పదవిని త్వరగా నియ మించాలి జీవీఎంసీ ఆంధ్ర రాష్ట్రంలో అతిపెద్ద కార్పొ రేషన్ అని మరియు కార్య నిర్వాహక అధికారిగా జీవీఎంసీ కమిషనర్ వివిధ విధులకు హాజరు కావాల్సి వుంది మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం చట్టబద్ధమైన మరి యు చట్టబద్ధం కాని బహుళ విధులను నిర్వ హించాల్సి వుంది రోజువారీ పరిపాలన ను నిర్వహించడం మరియు రోజువారీ పారిశు ధ్యం,పౌర సౌకర్యాల పనులు మరియు ప్రధాన ప్రాజెక్టు పనులను పర్యవేక్షించాలివుంది విశాఖపట్నం చరిత్రలో ఎప్పుడూ జరగని విధం గా కొత్త సంకీర్ణ ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్ నియామకం లేకుండా ఇంత పెద్ద మున్సిపల్ కార్పొరేషన్ను ఎలా నడుపుతుందో అని విశాఖ ప్రజలు భావి స్తున్నారు ప్రభుత్వంలో మార్పు జరిగినప్పటికీ రాష్ట్ర పరిపాలనలో ఎటువంటి మార్పు లేదని కూడా వారు భావిస్తు వారి న్నారు కార్పొరేషన్లో ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ కమిషనర్ ను నియ మించకపోవడం ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజా ప్రతి నిధులందరినీ అగౌరవపరిచి నట్లుగా వుంది అంతే కాకుండా కమిషనర్ పదవిని ఎక్కువ కాలం ఖాళీగా ఉంచ డం సముచితం కాదు మరియు అలాంటి చర్య ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బ తీస్తుంది మధు రవాడ బక్కన్నపాలెం రోడ్ లో రెవెల్లపాలెం సర్వే నెం:2పి లో గత వైసీపీ ప్రభుత్వం లో మంజూరు చేసిన రెండు వందల ఎనిమిది కోట్ల అక్రమ టిడి ఆర్ ని రద్దు చెయ్యాలి

## విశాఖ ఉక్కు కార్మికుల ఆమరణ దీక్షలో,ఏపీ పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు

మద్దతు గా కాంగ్రెస్, పెందుర్తి మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా



**గాజువాక :పెన్ పవర్ ,మే 21:**విశాఖపట్నంలో ఏపీ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్.షర్మిలా రెడ్డి ఉక్కు కార్మికుల కోసం చేస్తున్న ఆమరణ దీక్షలో కడప జిల్లా కాంగ్రెస్ పెందుర్తి మండల అధ్యక్షుడు షేక్.మహబూబ్బాషా.పాల్గొన్నారువిశాఖ దీక్ష శిబిరం నుండి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ. విశాఖ ఉక్కు యజ మాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని డిమాండ్ల సాధన పై కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలు కూడా చేపట్టకపోవడం కార్మికులసమస్యలనుపరిష్కరించకపోవడంచాలాదురదృష్టకరం .కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణమనిఅన్నారు .స్వర్గీయ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆ మహానేత బిడ్డ మా అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసమని వారి న్యాయమైన కోరికలు తీర్చాలని దీక్ష చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని ఏపీ పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు నిరూపించిందన్నారు .కాంగ్రెస్ పార్టీ పక్షాన విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి డిమాండ్ చేస్తూ. తక్షణమే తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ పెందుర్తి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా డిమాండ్ చేశారు.

# అద్భుతమైన ప్రయాణాల కోసం మార్కెట్ లోకి కియా

**విశాఖ పెన్ పవర్ మే 21:**విశాఖపట్నం: బుధవారం నగరంలోని లక్ష్మీ కియా షోరూమ్ లో ఇన్చార్జ్ డిటిసి (డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్) %వీతీ%.వి జయ ప్రకాష్ %ం% డీన్ (గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్) డాక్టర్ రాజా పి పప్పు, ఎపిక్ జర్నీస్ కోసం కియా కారెన్స్ క్లావిస్ కారును మార్కెట్లోకి విడుదల చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీ కియా సీఈఓ %వీతీ%.సాయినాథ్ డొక్కా మాట్లాడుతూ, ఈ కారు శక్తివంతమైన పెట్రోల్ మరియు డీజిల్ ఇంజన్లు, ఆటో మరియు మాన్యువల్ ట్రాన్స్మిషన్ మరియు 20 లెవెల్ 2 %ూణూూ% ఫీచర్లు, 6 ఎయిర్బ్యాగ్లు, డ్యూయల్ పనోరమిక్ సన్రూఫ్, 12.3 అంగుళాల టచ్ స్క్రీన్ నావిగేషన్ కాక్పిట్, బోస్ ప్రీమియం 8-స్పీకర్ సౌండ్ సిస్టమ్తో కియా కనెక్ట్ 2.0, కియా రిమోట్ డయాగ్నోస్టిక్స్తో %ూశూ% సాఫ్ట్వేర్ అప్డేట్లు, %ూూ×% డిస్ప్లేతో స్మార్ట్ ఎయిర్ ప్యూరిఫైయర్ ఈ కారులో డ్యూయల్ కెమెరాతో కూడిన స్మార్ట్ డాష్ కామ్,ఇంటిగ్రేటెడ్ టర్న్ సిగ్నల్స్తో స్టార్ మ్యాప్ %ూజుణ ణ-ా%లు, ఐస్ క్యూబ్ %వీవీ= ూజుణ% హెడ్ల్యాంప్లు, 4-వే పవర్డ్ డ్రైవర్ సీట్, %=%17 - 43.66 సెం.మీ (17") క్రిస్టల్ కట్ డ్యూయల్ టోన్ అల్లాయ్ వీల్స్ వంటి ఇతర అత్యాధునిక ఫీచర్లు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిటిసి (డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్) %వీతీ%.వి జయ ప్రకాష్ %ం% డీన్ (గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్)




డాక్టర్ రాజా పి పప్పు,కియా ఏరియా సేల్స్ మేనేజర్ %వీతీ. (సత్య), కార్పొరేట్ మేనేజర్ %వీతీ. వీఱఎప్పువ్రత్రీ ఘఱఎప్పుజ +ఇజూ%,ఖఱు% లక్ష్మీ కియా సిఇఒ గ్రూప్రత్రీఅజూ%,నగర ప్రముఖులు, షోరూమ్ సిబ్బంది %వీతీ%.సాయినాథ్ డొక్కా, ఎస్ఎం %వీతీ%.కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవం

- జూన్ 21న ఉత్తమ యోగ సాధకులకు అవార్డులు
- కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్






**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21:** జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని "యోగాంధ్ర 2025"లో భాగంగా పాడేరు తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ఇండోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "యోగ పద్ధతుల ద్వారా శరీరం, మనస్సు, ఆత్మల సమన్వయంతో వ్యక్తి సమగ్ర శ్రేయస్సు సాధించవచ్చు. యోగా సాధన వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత మరియు ఆధ్యాత్మిక అభివృద్ధి కలుగుతాయి" అని తెలిపారు. విద్యార్థులలో ఏకాగ్రత పెరగడానికీ, ఉద్యోగస్తులు ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా ఉపయుక్తమని చెప్పారు. ఈ మాసోత్సవంలో నెల రోజులపాటు ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలన్న విజ్ఞప్తితో పాటు, జూన్ 21న ఉత్తమ యోగ సాధకులకు అవార్డులు ప్రదానం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. యోగ సాధన కోసం ప్రత్యేక యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం అనంతరం కూడా యోగా సాధనను కొనసాగించాలన్నారు. విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా డే ప్రధాన వేడుకల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్. ఎం.జే. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, "యోగా భారతదేశంలో జన్మించి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పరమౌన్నత సాధనగా ఎదిగింది" అన్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాల వల్లే ప్రపంచదేశాలు దీన్ని స్వీకరిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా అధికారులు, డిఆర్ఓ పద్మలత, డిఎంహెచ్ఓ డాక్టర్. జమాల్ బాష, ఇతర శాఖల అధికారి మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని యోగ సాధనలో భాగస్వాములయ్యారు.

## "ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలు పై ఉక్కుపాదం




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 21 :** ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మోసాలకు పాల్పడుతు న్న ప్రధాన ముద్దాయికి సహకరిస్తున్న వ్యక్తుల ను చాకచక్యంగా పట్టుకున్న విశాఖపట్నం సిటీ పోలీస్ భారత ప్రభుత్వం "ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలుపై ఉక్కుపాదం మోపి, వారి కార్యకలాపాలను నిషేధించినప్పటికీ, అక్కడ క్కడ వారి ఉనికి చాటుతున్నారు. తాజాగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఇతర గేమింగ్ బెట్టింగ్ కార్యకలాపాలు వైజాగ్ సిటీలో నిర్వహిస్తూ ఇదివరలో అరెస్టయినా ప్రధాన ముద్దాయి యొక్క స్టేట్మెంట్ ఆధారంగా అతనికి సహకరి స్తున్న ముద్దాయిలను విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ వారు బెట్టింగ్ కేసులో పరారీలో ఉన్న , విజయనగరం జిల్లా కి చెందిన ఎ-2 ముద్దాయి అయిన గండి ను మధురవాడ నందు సైబర్ క్రైమ్ పోలీస్ వారు అరెస్టు చేసినారు. నిందితుడు వద్దనుండి 2స్మార్ట్ మొబైల్ ఫోన్లు, స్వాధీన పరుచుకున్నా రు. వాటిని పరిశీలించి బెటింగ్ కోసం ఉపయోగిస్తున్నట్లు గుర్తించి ఉన్నారు. తదుపరి ఈ కేసు దర్యాప్తులో భాగంగా విజయనగరం కి చెందిన ముద్దాయి ముద్దాయిలను అరెస్టు చేసే రిమాం డ్కు తరలించడం జరిగింది.
హెచ్చరిక: ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్లలో మీకు తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుంది. అందువలన ప్రజలెవరు కూడా బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని మనవి మరియు ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వ హించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా మీరు బెట్టింగ్ లో పాల్గున్న మీ పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము.
సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా శ్రీ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్






- ఏ స్టేషన్ పరిధి లోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు
- పోలీస్ అధికారులు సిబ్బంది అధికార దుర్విని యోగానికి, అవినీతికి పాల్పడినా తక్షణమే కఠిన చర్యలు

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 21 :** నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారు లతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీ రును పరిశీలించారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు, వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్ డి పి ఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువంటి ఎన్ డి పి ఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీ.పీ పూర్తిగా సమీక్షించారు నగరంలో పోలీస్ స్టేషన్లో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండిం గ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలు సుకున్నారు సి.పి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమ స్యాత్మక ప్రాంతాలను సి.పి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసే లా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో ఏటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూ ర్తిగా నిర్మూలించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాం తాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికెట్, అవసరం మేరకు డికాయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలని, గంజా యి ఎక్కడా ఉండరాదని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తి స్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్ఠం చేయాలనీ తెలిపారు. విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్ (VMS) ను పూర్తిగా లా అండ్ ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరు వినియోగించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించా రు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేధింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించ చాలన్నారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు.
కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుం డా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయాలి, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ అదాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చిం చి, పోలీసు అధికారులు పలు న్యాయ సం బంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకు న్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీ టింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారద ర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధు లలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్ప డినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు.
ఈ సమావేశంలో డి.సి.పి-01(ఎల్&ఓ) అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్., డి.సి.పి-02(ఎల్&ఓ) డి.మేరి ప్రశాంతి, డి.సి.పి(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్,ఐ.పి.ఎస్. డి.సి.పి(క్రైమ్) కే.లతా మా ధురి నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మినీ మహానాడు సభ స్థల ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పలువురు ఎమ్మెల్యేలు.



**పాయకరావుపేట, పెన్ పవర్ మే 22.** రేపు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డు లో గల ప్రకృతి లేఅవుట్ సమీపాన మినీ మహానాడు నిర్వహిస్తున్నారని రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీందర్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని ఈ మినీ మహానాడు విజయవంతం చేయాలని రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 50,51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21 :** విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని 50, 51 వార్డుల లో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజ కవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ఆయా వార్డుల కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసా దు, రెయ్యి వెంకటరమణ తో కలిసి శంకుస్థాపన చేశారు. నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 50వ వార్డు పరిధిలోని మురళి నగర్ వాకర్స్ పార్క్ అభివృద్ధి పనులకు, మాధవధార సాయిరాం నగర్ కొండం ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 58.90 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 51 వ వార్డు భీమ్ నగర్ లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 16.20 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లా డుతూ ఉత్తర నియోజకవర్గం పనిచేస్తుందని ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్య క్రమాలు నిరంతరం చేపడతామని, ఉత్తర నియోజకవర్గం లోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు భరణి, సహా యక ఇంజనీర్లు సతీష్, రత్నాకర్, పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీలంబరం మృతి బిర్సాముండా సొసైటికి తీరని లోటు

- డీఎల్ ఓ ఏపి కో-ఆర్డినేటర్ వనుగు శేషాద్రి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 21.** మండలంలో గల మాకవరం పంచాయితీ, అల్లంగిపడ గ్రామానికి చెందిన బిర్సాముండ కో-ఆపరేటివ్ సొసైటి సభ్యుడు కుయిలంగి నీలంబరం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందటం సొసైటికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ వనుగు శేషాద్రి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. నీలంబరం శ్రీ బిర్సాముండా కో-ఆపరేటివ్ సొసైటి సభ్యుడిగా పనిచేస్తూ ఈనెల 20న రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని, ఆంధ్ర – ఒడిస్సా సరిహద్దులో గల ఒనకడిల్లి ఎపి జెన్కో భవిష్యత్ ఆశయ సిద్దాంతంతో పని చేస్తూ ఆంధ్ర – ఒడిస్సా ఉద్యోగ వివాదంపై పోరాటంలో సభ్యుడిగా ఉంటూ
తమ సొసైటీలో చురుకుగా పని చేస్తూ ఉద్యమాలను ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించేవారని గుర్తు చేశారు. అందరితో ఆప్యాయంగా, సహృదయంతో మాట్లాడే మంచి వ్యక్తిని కోల్పోవడం తమను ఎంతగానో కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చూపిన ప్రేమ, సేవా, ఉద్యమం మరవురాని జ్ఞాపకాలు తమ హృదయాలలో ఎప్పటికీ నిలిచే ఉంటాయని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# అన్న క్యాంటిన్ కు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే.....

**చోడవరం పెన్ పవర్ మే 21:** మండలంలోని చోడవరం మేజర్ పంచాయతీ లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గెట్ ఎదురుగా అన్నా క్యాంటిన్ కు స్థలం మంజూరు అయింది. స్థలాన్ని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు. మల్లు నాయుడు, పంచాయతీ ఈవో నారాయణరావు, వార్డు మెంబర్ టి.శ్రీను, మండల సర్వేయర్ దినేష్, ఎంపీటీసీ నాయుడు, సకురు. కోటేశ్వరరావు, గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ జి. సత్తిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలక. మల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు...



## మధ్యాహ్నం భోజన కార్మికులు వేతనాలు చెల్లించాలని ఎంఈఓ కార్యాలయం వద్దా నిరసన




**చోడవరం పెన్ పవర్ మే 31:**మధ్యాహ్న భోజన కార్మికులకు గత జనవరి నుండి బిల్లులు వేతనాలు వెంటనే విడుదల చేయాలని స్థానిక ఎంఈఓ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ, సకాలంలో బిల్లులు రాకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది అని,తొమ్మిది పది తరగతులకు సంబంధించి డిసెంబర్ నెల నుండి బిల్లులు రాలేదనీ, ఐదు నెలలు బిల్లులు వేతనాలు రాకపోతే మధ్యాహ్న భోజన కార్మికులు ఎలా వంట చేసి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతినెల 15వ తారీకు బిల్లులు వచ్చేవని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెలలు తరబడి వేతనాలు కానీ, బిల్లులు గాని ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నించారు. మౌలిక వసతులు లేకపోయినప్పటికీ, కార్మికులకు ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం కనీస వేతనాలు లేకపోయినప్పటికీ, ఇదే ఉపాధిని నమ్ముకుని పనిచేస్తున్న కార్మికులను కి అప్పుల ఊబిలోకి ప్రభుత్వం నెట్టేస్తుంది అని, రకరకాల మెనూల పేర్లతో కార్మికులపై పనిబారాన్ని పెంచుతున్న ప్రభుత్వం సకాలంలో బిల్లులు ఇవ్వడంలోని విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఐదు నెలల బకాయి బిల్లులు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు జి లక్ష్మి నారాయణమ్మ ఎర్రయ్యమ్మ, బీ లక్ష్మి, దేవుడమ్మ , సత్యవతి, దేవి తదితరులు పాల్గొన్నారు

## మొల్లి అప్పారావు కు తూర్పు సమన్వయకర్త పగ్గాలు

**వైయస్సార్సీపి తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ను నియమించిన అధిష్టానం**





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 21:** విశాఖ తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మొల్లి అప్పారావు ను నియమించినట్లు పార్టీ అధిష్టానం ఒక ప్రకటనలో తెలియజేశారు.పార్టీ కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీలో క్రియాశీలక సభ్యునిగా ఉంటూ కష్టించి పనిచేసే వారికి పార్టీ గుర్తిస్తున్నారని మొల్లి అప్పారావు నీమాకమే నిదర్శనం అంటూ ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కష్టించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నియోజకవర్గంలో పార్టీ సమన్వయతకు సాయి శక్తుల కృషి చేస్తానని పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ర్యాలీ.


**ఎంపీపీ అనూష దేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు.**

**చింతపల్లి,పెన్ పవర్ మే 21:-** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా యోగా ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీడీవో యు.వి.ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం నుంచి పాత




బస్టాండ్ కూడలి వరకు నిర్వహించబడింది. ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది హాజరై విజయవంతం చేశారు. ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచే ఉద్దేశంతో యోగా చేస్తున్న తీరును ప్రదర్శిస్తూ ముందడుగు వేశారు. ఈ కార్యక్రమంలో ఏ.టి.డబ్ల్యూఓ జయ నాగలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు లోచలి వరలక్ష్మి, ఉపాధ్యాయులు సాగిన లింగన్న పడాల్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం




జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 21 :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, కావున ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా యోగాంధ్రలి మాసోత్సవ కార్యక్రమాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక ఆర్.సీ.ఎం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటుచేసిన ర్యాలీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి యోగాంధ్ర ర్యాలీని ప్రారంభించారు. ఆర్.సీ.ఎం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టరేట్ వరకు కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా అధికారులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని యోగాసనాలను చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర పోస్టరును, యాప్ ను ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించిన కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.



జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల ముందు నుంచే గ్రామ, మండల స్థాయిలో యోగా కార్యక్రమాలను నిర్వహించి యోగాంధ్రకు రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిందని అన్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ మాసోత్సవ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. యోగాతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, కావున ప్రతీ ఒక్కరూ యోగాపై దృష్టి సారించి ఫిట్ ఇండియా, ఫిట్ ఆంధ్ర ఉద్యమంలా యోగాను ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ యోగాంధ్ర యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా ఆయుష్ వైద్యాధికారి డా. బి. సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. ఎం.వినోద్ కుమార్, డా. టి.జగన్మోహనరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ అధికారులు, యోగా శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి యాదవ సామాజిక వర్గం రుణపడి ఉంటుంది

**పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలుబీ జిల్లా అధికార ప్రతినిధి పల్లా దుర్గారావు**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మే 21:** వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్‌మోహన్ రెడ్డికి మ యాదవ సామాజిక తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని.ఇటీవల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా ఉరుకూటి రామ చంద్ర రావు (చందు), మరియు నిన్న విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ సమన్వయకర్తగా మొల్లి అప్పారావు లను నియమించినందుకు పార్టీ నాయకత్వానికి ముఖ్యంగా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి కి శాసన మండలి ప్రతి పక్ష నేత బొత్స సత్యనారాయణ,రీజనల్ కోఆర్డినేటర్ కన్నా బాబు, నగర అధ్యక్షులు కేకే రాజు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మా తరపున, మరియు మా యాదవ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని,

2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖపట్నం నగర మేయర్ పదవిని ఒక యాదవ మహిళకి కేటాయించడం,ఉత్తరాంధ్రలో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం, క్యాబినెట్ స్థాయిలో చైర్మన్ పదవులు,బీసీ కార్పొరేషన్, ఇతర బోర్డులలో గౌరవ స్థానాలు కేటాయించడం 2020 లో స్థానిక ఎన్నికలలో మా యాదవ సామాజిక వర్గానికి 16 మందికి కార్పొరేటర్ టికెట్స్ కేటాయింపు చేసి 13 మందిని గెలిపించడం ఇవన్నీ యాదవ సామాజికవర్గానికి ఇచ్చిన గుర్తింపు యొక్క నిదర్శనాలు అని జగనన్న మాకు ఇచ్చిన గౌరవాన్ని మేము మర్చిపోలేమని మా ఊపిరి ఉన్నంతవరకు విశాఖపట్నం జిల్లాలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం,జగన్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు పనిచేస్తాం.అని జిల్లా అధికార ప్రతినిధి అల్లా దుర్గారావు



అన్నారు. విశాఖ వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

జగన్ మోహన్ రెడ్డి యాదవ వర్గానికి ఎప్పటినుంచో గౌరవం కల్పిస్తూ, 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదలుపెట్టిన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, 2014, 2019 ఎన్నికలలోను, అలాగే 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాతా కూడా మేయర్, డిసిఎంఎస్ చైర్మన్, ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు వంటి కీలక పదవులు యాదవులకు కేటాయిస్తూ నిరంతరంగా ప్రోత్సహించారనీ ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపుల వంటి కీలక సమస్యలపై, పార్టీ మార్గదర్శకత్వంలో పెద్దఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని. ప్రత్యేకంగా కార్మికుల దీక్షకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉరుకూటి రామ చంద్ర రావు (చందు), జిల్లా పార్టీ యువజన్ విభాగం అధ్యక్షుల మాజీ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు పితల గోవింద్ , పితల శ్రీనివాస్ , మువ్వల సంతోష్ , కొయ్యి చిన్ని తదితరులు పాల్గొన్నారు

# జంఝావతి సాధన సమితి ఏర్పాటు..



- ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం
- అధ్యక్షులుగా చుక్క భాస్కరరావు..
- గౌరవ అధ్యక్షులుగా డా. డి. పారినాయుడు .
- ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు



**కురుపాం / పార్వతీపురం: పెన్ పవర్, మే -21:** దశాబ్దాలుగా రైతులను ఊరిస్తున్న జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్టు సాధన కోసం జంఝావతి సాధన సమితి ఏర్పాటు జరిగింది. బుధవారం పార్వతీపురం పట్టణంలోని ఏపీ ఎన్జీవో హెూం లో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జంఝావతి సాధన సమితి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ డి.పారి నాయుడు, అధ్యక్షులుగా చుక్క భాస్కరరావు, ప్రధాన కార్యదర్శిగా పల్లి రాజగోపాల్ నాయుడు, ఉపాధ్యక్షులుగా ఈర్ల సంజీవ నాయుడు, చుక్క చంద్రరావు, కొల్లి సింహాచలం, మాన్యం రామకృష్ణ, మంత్రపూడి వెంకటరమణలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు, సవరపు రామారావు, పాలక రంజిత్ కుమార్, ఇవి నాయుడు, కార్యదర్శులుగా సిగడం భాస్కరరావు, తీళ్ళ గౌరీ శంకరరావు, నెల్లి లక్ష్మనాయుడు, అట్టాడ రవికుమార్ లు, ప్రచార కమిటీ కన్వీనర్లుగా వి.శ్రీహరి, మేడిశెట్టి రామచంద్రారావు, వలిరెడ్డి కృష్ణ, రాజాన చిన్నం నాయుడు, బలగ శంకరరావు, వావిలపల్లి విశ్వనాథం లు, కార్యాచరణ కన్వీనర్ గా మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, కో కన్వీనర్ గా జాగారపు ఈశ్వర ప్రసాద్, గవిరెడ్డి రఘు సత్య సింహా చక్రవర్తి, వంగల దాలినాయుడు లు, చీఫ్ అడ్వైజర్లుగా పి వి కే మణికుమార్, జగన్నాథ ప్రసాద్ రాయగురు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన జంఝావతి సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటుతనానికి, వలసలు పెరగడానికి జంఝావతి ప్రాజెక్టు పూర్తి కాకపోవడమే అన్నారు. జంఝావతి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తే ఉత్తరాంధ్ర అభివృద్ధి ఖాయమన్నారు. రాష్ట్రంలో ఒడిస్సాలో కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉండటంతో జంఝావతి సమస్య తీరుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జంఝావతి పూర్తిస్థాయి ప్రాజెక్ట్ సాధన కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో కార్యాచరణ రూపొందించి, ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, పలువురు రైతులు, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన పెద్దలు దేవుపల్లి సీతారాం పట్నాయక్, బొమ్మను పార్వతీశం, జి.జగన్నాథం నాయుడు, బి. నారాయణమూర్తి, బి. రాజారావు, రెడ్డి అప్పలనాయుడు, జి. అప్పలరాజు, తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దుంబ్రిగుడలో ఆపరేషన్ సింధుర్ విజయవంతం ర్యాలీ.



**దుంబ్రిగుడ,పెన్ పవర్,మే 21:-** తిరంగా ర్యాలీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతికగా నిలుస్తుందని స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. మండల కేంద్రంలోని మండల బిజెపి నాయకులతో ఆపరేషన్ సింధుర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సింధూర్ ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముజీబ్, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎనర్జీఎస్ సిబ్బంది, బిజెపి మండల అధ్యక్షుడు కామేశ్వరరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పి. నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసిన నగర మేయర్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్ మే 21 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు బుధవారం రాష్ట్ర పురపాల క, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి. నారాయ ణ ను వి ఎం ఆర్ డి ఏ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించా రు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడు తూ బుధవారం వి.ఎమ్.ఆర్.డి.ఏ కార్యాల యంలో విశాఖ నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షకు విచ్చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రినీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించామని, అలాగే విశాఖ నగర అభివృద్ధికి అధిక శాతం నిధులు కేటా యించి నగర అభివృద్ధికి సహకరించాలని మే యర్ మంత్రి విజ్ఞప్తి చేసామని తెలిపారు. దఈ సందర్భంగా మంత్రి విశాఖ నగర అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని మేయర్ కు హామీ ఇచ్చారు.

# ఏలేశ్వరం సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరాకు అంతరాయం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మే 21:** ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలకు ఈనెల 23వ తేదీ శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏ ఈ జి సూర్యనారాయణ బుధవారం ప్రకటించారు.ఏలేశ్వరం సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు చేయు నిమిత్తం మండలంలోని లింగంపర్తి,భద్రవరం,కొండ తిమ్మాపురం,ములగల మెట్ట,ఏలేశ్వరం,సి.రాయవరం, రమణయ్యపేట,మార్కండేయపురం, ఈ. ఎల్.పురం,కిమ్మూరు,జీ.వి.పాలెం, సరంపేట, వులి గోగులపాడు,మల్లయ్య పాకలు,పీ.జీ పాడు,అప్పన్నపాలెం తదితర గ్రామాలకు శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యానికి మన్నించి విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని కోరారు.ద

# మానవతా ఆధ్వర్యంలో యోగ మాసోత్సవం ప్రారంభం

మార్టేరు నందు అంతర్జాతీయ యోగ దినోత్సవం



**పెనుమంట్ర,పెన్ పవర్, మే-21:**మండలంలోని మార్టేరు ఎస్విజి ఉన్నత పాఠశాలలో మండల మానవత సంస్థ ఆధ్వర్యంలో నా దేశం నా ఆరోగ్యం నినాదంతో ప్రధానోపాధ్యాయులు చిర్ల చిన్న సూర్యనారాయణ రెడ్డి జూన్-21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరక యోగ మాసోత్సవము బుధవారం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా మానవత సంస్థ అధ్యక్షులు కర్రీ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఒక భూమి కోసం యోగ ఒక ఆరోగ్యం-2025 అంతర్జాతీయ యోగా దినోత్సవ థీమ్ గా అని ప్రకటించారని తెలిపారు. యోగా అనేది భారతీయ ఋషులు, మునులు ఆరోగ్యకరమైన జీవనానికి మానవాళికి అందించిన గొప్ప వరము అని తెలియజేశారు. మానవత ట్రెజరర్ చదువుల వెంకట నరేంద్ర మాట్లాడుతూ యోగ మాసోత్సవ ముగింపు కార్యక్రమం అంతర్జాతీయ యోగా దినోత్సవం అయిన జూన్-21న విశాఖపట్నంలో ప్రపంచ రికార్డు నెలకొల్పే విధంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలియజేశారు. నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ యోగాని తమ దైనందిన జీవనంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం పొందగలరని తెలియజేశారు. అనంతరం యోగా ట్రైనర్ కుమారి ఊహ ఆధ్వర్యంలో వివిధ యోగాసనాలు, సూర్య నమస్కారాలు చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ కడలి సుబ్రమణ్యం, అమృతవాక్కుల సత్యనారాయణ, ప్రముఖ క్రీడాకారుడు వెలగల సత్తిరెడ్డి, కుంగ్ ఫూ మాస్టర్ పవన్ కుమార్, కరాటే మాస్టర్ అయ్యప్ప రెడ్డి, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్లా శ్రీనివాస రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బండి ప్రసాద్ మాస్టారు తదితరులు పాల్గొన్నారు.ద

# ఈ నెల 27 న కాంసెంట్రిక్స్, డబ్ల్యూ ఎన్ ఎస్ కంపెనీలతో జాబ్ మేళా.



**కె గంగవరం పెన్ పవర్ మే 21:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారంవారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా వైజాగ్ కు చెందిన కాంసెంట్రిక్స్, డబ్ల్యూ ఎన్ ఎస్ కంపెనీలలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 27 సంవత్సరాల అభ్యర్థులకు ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగముల కొసం సుమారు రూ.16 ,000/- జీతముతో ఈ నెల 27 న ఉదయం 9:30 గంటల నుంచి రామచంద్రపురం కేవీర్ హాస్పిటల్ వెనుకగల ఉపాధి ఆఫీస్ నందు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం మరియు ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలోని పలు కంపెనీలతో ఒప్పందం చేసుకుని ప్రతివారం ఈ జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరిన్ని వివరములు కోసం 9515481671 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# ప్రపంచానికి భారతదేశం యోగాను అందించి సమ కాలీన జీవన, ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కారమార్గం చూపింది : జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం మే 21:** ప్రపంచానికి భారతదేశం యోగాను అందించి సమ కాలీన జీవన, ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కారమార్గం చూపిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర-2025 "ను పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వ హించే కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది సంవత్సరాల భారతీయ వారసత్వమైన యోగా విశిష్ట ప్రక్రియను ప్రతి ఇంట్లో అను సరించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. యోగాభ్యా సన ప్రయోజనాలపై వెల్లడైన శాస్త్రీయ ఆధారాల కారణం గా ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు ఐక్యరాజ్యసమితి నిర్ణయం మేరకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపు కుంటున్నారన్నారు.ప్రతి కుటుంబం లోనూ యోగా భ్యాస%శీ% జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకోవా లన్నారు. వ్యాయామం మన తెలివితేటలు, జ్ఞానం పెరగ డానికి .మన మెదడును మనమే నియంత్రణ చేసుకునే ప్రక్రియన్నారు.ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం ఇతివృత్తంతో యోగా కార్యక్రమాలు చేపట్టాల న్నారు ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన యోగా ద్వారా సాకారం అవు తుందన్నారు. జూన్ 21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి మాట్లాడుతూ యోగా శారీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును సాధించడానికి చక్కటి మార్గమన్నారు. యోగా మనసు శరీరం ఆత్మలను కలిపే ఒక ప్రక్రియనీ ,శ్రేయస్సు సమతుల్యత ను ప్రోత్స హిస్తుందన్నారు. యోగ సాధన వల్ల బహుళ ప్రయో జనాలు ఆరోగ్యపరంగా సమకూ రతాయన్నారు. యోగ ప్రక్రియ వ్యాయామం శ్వాసక్రియ, ధ్యానం అనే మూడు ప్రధాన అంశాల పై ఆధారపడి ఉంటుందన్నారు. యోగా క్రమం తప్పకుండా సాధన చేస్తే శారీరక మానసిక భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి శక్తివంతమైన అధునాతన క్రమశిక్షణగా మారుతుందన్నారు. మే 27న మాస్ ర్యాలీ ప్రజా ప్రతినిధు లతో నిర్వహి స్తారని మే 28న మండల స్థాయిలో ర్యాలీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తాసిల్దార్లతో నిర్వహిస్తారని జూన్ 4న మున్సిపల్ గ్రామస్థాయి లో ర్యాలీలు ఉంటాయ ని, జూన్ 5 నుండి 14 వరకు స్వయ%శీ% సహాయక సంఘాలు స్టూడెంట్స్ యూత్ సీనియర్ సిటి జన్స్ కు శిక్షణ కార్యక్ర మాలు ఉంటాయని అదేవిధంగా యోగ సాంగ్స్ పెయింటింగ్స్ పై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు జూన్ 21న ప్రధాన చేయడం జరుగుతుందన్నారు. యోగ రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుందన్నారు వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు ఎముకల వ్యాధి వంటి సమస్య లను నివారించడంలో సహాయ పడుతుందన్నారు. ఆధునిక జీవనశైలిలో యోగాను రోజువారి దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చున న్నారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రసాద్, డిఆర్ఓ రాజకుమారి, యోగ మాస్టర్ దుర్గాప్రసాద్, ఓం శాంతి ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొ న్నారు.

# బంగారు ఆభరణాలు తనిఖీ నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారి :జె.వి .ఓ పుల్లం రాజు,





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 21:**ఏడువారాల వెంకన్న, ఏడు ప్రదక్షిణాలతో వెంకన్నను దర్శించుకుంటున్న భక్తులు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న క్షేత్రముగా దిన దినము అభివృద్ధి చెందుతూ, భక్తుల కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవం గా విరచిల్లుతున్న వెంకన్న ఆలయంలో సన్నిధి లో బుధవారం భక్తులు సమర్పించిన బంగారు ఆభరణాలను తనిఖీ నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారి జె.వి .ఓ పుల్లం రాజు, ఆలయ సిబ్బంది తో నిర్వహించారు. ఈ తనిఖీలో బంగారం ఆభరణములు (7కేజీ 421 (గ్రాములు), వెండి ఆభరణాల సంఖ్య (వెండి 183 కేజీల 339 (గ్రాములు) వచ్చినట్లు దేవదాయ శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు , అసిస్టెంట్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ గా శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**పెద్దాపురం, పెన్ పవర్, మే 21:** పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ గా కె. శ్రీకాంత్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై పెద్దాపురం మున్సిపాల్టీకి వచ్చారు. ప్రస్తుతం పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ గా పనిచేస్తున్న కె.వి.పద్మావతిని కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో రిపోర్ట్ చేయాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ రెడ్డికి మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు.

## మున్సిపల్ కమీషనర్ ను కలిసిన ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్

**పెద్దాపురం, పెన్ పవర్, మే 21:** పెద్దాపురం మున్సిపాలిటీ నూతన కమీషనరుగా బాధ్యతలు స్వీకరించిన కె. శ్రీకాంత్ రెడ్డి ని ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణం లక్ష్మణరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనరుకు దుశ్శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుధ్యం, ఆక్రమణలు, తదితర అంశాలను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.



## టేకు వనాలను, నర్సరీని పరిశీలించిన డిఎఫ్ వో రవీంద్ర దామ



**రాజవొమ్మంగి, పెన్ పవర్ మే 21:**రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని పాపంపేట నర్సరీని, వట్టిగడ్డ, సూరం పాలెం అడవి ప్రాంతంలో టేకు వనాలను డి ఎఫ్ ఓ రవీంద్ర దామ పరిశీలించారు. వట్టి గడ్డలో 2015 నాటి 9 హెక్టర్లులో పెంచుతున్న టేకు వనాలను, అలానే సూరం పాలెం అటవీ ప్రాంతంలో 2009 నాటి 35 హెక్టర్ల లో ఉన్న టేకు వనాలను ఆయన పరిశీలించారు. ఈ మేరకు సిబ్బందికి సూచనలు చేశారు. రాత్రి సమయంలో సిబ్బంది గస్తీలు నిర్వహించి తనిఖీలు ముమ్మరం చేసి అక్రమ రవాణా కు అడ్డు కట్ట వేయాలని స్మగ్లర్ల బారి నుండి విలువైన కలపను కాపాడాలని ఆదేశించారు.డిఎఫ్ఓ వెంట సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి, స్థానిక ఫారెస్ట్ రేంజ్ అధికారి గుమ్మడిఉషారాణి, ఎఫ్ ఎస్ వో లు, ఎఫ్ బి వో లు సిబ్బంది ఉన్నారు.

## వరి విత్తనాలు విక్రయానికి సిద్ధం

ఏడిఆర్ డా. శ్రీనివాస్ ప్రకటన

**పెనుమంట్ర,పెన్ పవర్, మే-21:**మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఈనెల 26వ తేదీ నుండి యం.టి.యు 1262, 150 రోజులు కాల పరిమితి యం.టి.యు 1224, 140 రోజుల కాల పరిమితి కలిగిన బిపిటి 5204 ప్రత్యామ్నాయంగా విడుదల చేసిన సన్న గింజ వరి రకం విత్తనం అమ్మకానికి సిద్ధంగా ఉందని పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.టి. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్యాకింగ్ సైజ్ 25 కిలోలు వెల రూ.1175/-, అని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ డాక్టర్ ఎన్.వెరోనిక, శాస్త్రవేత్త. 89850 59378, డాక్టర్ ఎం.వి.కృష్ణాజి, ప్రధాన శాస్త్రవేత్త 77805 91943 సంప్రదించాలని తెలిపారు.
అమ్మకం వేళలు ఉదయం. 9.00 నుండి 12.00 గం. వరకు, తిరిగి మధ్యాహ్నం 2.00 నుండి 4.00 గంటల వరకు ఆన్లైన్ పేమెంట్ సౌకర్యం కూడా కలదు.

## సచివాలయానికి ఒకే వీఆర్వోను కొనసాగించాలి



**కాజులూరు, పెన్ పవర్,మే21:** గ్రామ సచివాలయానికి ఒకే వీఆర్వోను కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాజులూరు మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఎం.ఈశ్వరరావు అన్నారు.బుధవారం పలు డిమాండ్ల పరిష్కారం కోరుతూ రెవిన్యూ ఉద్యోగులు మండల తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపటి తహసీల్దారు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ నేపథ్యంలో ఈశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న రెండు గ్రామ సచివాలయాలను ఒక క్లస్టరుగా తీసుకుని ప్రతీ క్లస్టరుకు ఒకే వీఆర్వో ఉండేలా జీఓ నెంబరు 4 విడుదల చేసిందన్నారు. సచివాలయాలకు వచ్చే 95 శాతం అప్లికేషన్లు వీఆర్వోల ద్వారానే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.ఇప్పటికే పని భారంతో ఇబ్బందులు పడుతున్న వీఆర్వోలకు క్లస్టర్లు పేరుతో రెండేసి సచివాలయాలను అప్పగిస్తే మరింత పని భారం పెరుగుతుందన్నారు.ఈ విషయంపై ప్రభుత్వం పునారాలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మండల గ్రామాలకు చెందిన వీఆర్వోలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహా న్యాయవాదిగా కొత్తపేటకు చెందిన జి.పి. నాయుడు నియామకం



**కొత్తపేట, పెన్ పవర్ మే21:**ప్రభుత్వ సహా న్యాయవాదిగా కొత్తపేటకు చెందిన ప్రముఖ న్యాయవాది గాలిదేవర పుల్లయ్య నాయుడు నియమితులైనారు. ఈ మేరకు ఎ.పి. లా సెక్రటరీ జి. ప్రతిభాదేవి నుండి ఉత్తర్వులు అందినవి.కొత్తపేట సివిల్ జడ్జీస్ కోర్టు సీనియర్ , జూనియర్ డివిజన్ లలో ఎ.జి.పిగా ప్రభుత్వము తరపున అన్ని సివిల్ దావాలకు న్యాయ వాదిగా పనిచేస్తారు. అదే విధంగా గతంలో కూడా 2005 నుండి 2012 ,2015 నుండి 2019 వరకు ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేసిన నాయుడు తిరిగి ఎ.జి.పి.గా నియమితులైనారు. 3 సంవత్సరములు ఈ పదవిలో కొనసాగుతారు.

# జ్ఞాన నవీకరణకై కొత్త మార్గాలు అన్వేషించాలి





● డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి

**కాకినాడ.పెన్ పవర్ మే 21** :ఆదిత్య డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం కాకినాడ లోగల లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో గల 34 డిగ్రీ, పీజీ కళాశాలల
నుండి అధ్యాపకులు పాల్గొన్నారు.
సబ్జెక్టుల వారిగా రెండు విడతలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలివిడతలో
కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టాటిస్టిక్స్ అధ్యాపకులకు ఏడు రోజులు పాటు ఎఫ్ డి పి నిర్వహించారు.తొలి విడత ముగింపు కార్యక్రమంలో
పాల్గొన్న అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతర విద్యార్థులని అన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణమైన జ్ఞానాన్ని ఒడిసి పట్టుకున్నప్పుడే అధ్యాపకులు మరింత పటిష్టంగా తయారవుతారని,అలాంటి అధ్యాపకులు యొక్క బోధన నేడు చాలా అవసరమని అన్నారు. కంపెనీ ఆధారిత శిక్షణ ద్వారా సాధారణ విద్యార్థిని కూడా ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దగలరని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ
బోధనలో సాంకేతికతను జోడించినప్పుడే విద్యార్థికి ఆ పాఠం ఉపయోగపడుతుందని అన్నారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమంలో డిగ్రీ సిలబస్ తో పాటు, ప్రపంచ జ్ఞానానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నిపుణులచే ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ చేసామని అన్నారు. ఎఫ్ డి పి లో పాల్గొన్న అధ్యాపకులంతా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే అత్యుత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. జ్ఞానాన్వేషణకు కొత్త మార్గాలు అన్వేషించడం కోసం, జ్ఞాన భావ వినిమయాల కోసం ఈ విధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. రెండవ విడత ఎఫ్ డి పి ఈనెల 22వ తేదీ నుండి ఏడు రోజులు పాటు ఉంటుందని తెలిపారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొన్న అధ్యాపకులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో సబ్జెక్టు డీన్స్,శాఖాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఘనంగా మినీ మహానాడు.





**కాకినాడ.పెన్ పవర్ మే 21** : కాకినాడ రూరల్ నియోజకవర్గ మినీ మహానాడు కాకినాడ రూరల్ కోకోఆర్డినేటర్ కటకంశెట్టి (బాబి)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం మహానాడు కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి,కో కో ఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి ) సర్పవరం జంక్షన్ స్పందన ఫంక్షన్ హాలులో జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ,కుడుపూడి చిట్టిబాబు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు చిక్కాల దొరబాబు ,కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు వాసురెడ్డి ఏసు దాసు,పిల్లి అనంత లక్ష్మీ మాజీఎమ్మెల్యే కాకినాడ రూరల్ మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్ లు, టిడిపి మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రూరల్ నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు అందరూ ఉత్సాహంగా ఉల్లాసంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాకినాడ రూరల్ నియోజకవర్గం మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడినది.కార్యక్రమం చివరి వరకు కూడా కార్యకర్తలు నాయకులు అందరూ కుర్చీలకు అతుక్కుపోయినారూ.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి ,మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు,పెంకే శ్రీనివాస బాబా,వాసిరెడ్డి ఏసుదాసు,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ,సీతయ్య దొర మండల అధ్యక్షుడు,మాసుమెను గంగయ్య యాదవుల సంఘం అధ్యక్షుడు మరియు టిడిపి సీనియర్ నాయకులు, పితాని అప్పన్న చీడిగ మాజీ సర్పంచ్ ,ఎస్. సి. సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల అప్పారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడిలో జనసేన పార్టీ కిట్లు అందజేసిన గంటా కృష్ణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, మే 21:**జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో జనసైనికులకు పార్టీ కిట్లు అందజేయబడుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం తాడిపూడి గ్రామంలో జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో గ్రామంలో పార్టీ సభ్యత్వం పొందిన జనసైనికులకు పార్టీ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా గంటా కృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకుగాను ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంటా సూర్యచంద్రం(చిన్ని), పార్టీ గ్రామ అధ్యక్షులు తిరుమలశెట్టి రామమూర్తి, నాయకులు యాండ్ర వెంకటేశులు, చెన్నా మురళీ, పడాల రామ దుర్గారావు, గొంతు విష్ణు, బొక్కా నాగేంద్ర, సారెడ్డి వెంకట్రామయ్య, చెన్నా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇళ్ల స్థలాల మంజూరు చేసే వరకు సిపిఐ పోరాట ఉద్యమం ఆగదు

**జులైలో సిపిఐ జిల్లా మహాసభలు.**




**కాకినాడ.పెన్ పవర్ మే 21:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం ఉదయం కాకినాడలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో టి అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ రావు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తాటిపాక మధు లు హాజరయ్యారు. ముందుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ ఇటీవలే మృతి చెందిన దేశ రక్షణ సైనికులకు, హైదరాబాదులో షార్ట్ సర్క్యూట్ లో మృతి చెందిన వారికి,పార్టీ సానుభూతిపరులకు, అమరవీరులకు సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా డేగ ప్రభాకర్ రావు మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదులు మత కలాలను సృష్టించడం కొరకు కాశ్మీర్లో హిందువులను టార్గెట్ చేసి చంపడాన్నే సిపిఐ గా ఖండిస్తున్నామని, శత్రు సైన్యాన్ని మెడలు ఉంచడంలో భారత్ కీలకపాత్ర పోషించిందని, ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర వాదుల స్థావరాలపై భారత్ దాడి హర్షించదగిన విషయమే అని ఆయన అన్నారు. అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాల మంజూరు చేసే వరకు సిపిఐ పోరాట ఉద్యమం ఆగదని, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు భూమిని, అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు భూమిని మంజూరు చేసి ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, జూన్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాలపై ఆందోళన నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. తాటిపాక మధు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉంటుందని, ప్రజల శ్రేయస్సుకై నిరంతరం పోరాట ఉద్యమలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని, వందేళ్లు నిండిన సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా వాడ,వాడలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ జాతీయ, రాష్ట్ర మహాసభలు జరగనున్న నేపథ్యంలో కాకినాడ జిల్లాలో శాఖ, మండల, నియోజకవర్గ, పట్టణ మహాసభలు నిర్వహించి జులై నెలలో15, 16 తేదీలలో సామర్లకోటలో కాకినాడ జిల్లా సిపిఐ జిల్లా మహాసభలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, సిపిఐ సభ్యత్వం కలిగిన ప్రతి పార్టీ సభ్యులతో పాటు కుటుంబ సభ్యులను కూడా ఈ మహాసభలకు తీసుకురావాలని ఆయన అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెన్షన్లు మంజూరు కై వృద్ధులకు,వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్లు ఎంక్వయిరీ చేసిందని, ఎంక్వయిరీ పేరుతో ఇప్పటికే మంజూరు చేస్తున్న పెన్షన్ లు రద్దు చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని చేపడతామని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ కార్య కార్యకలాపాల నివేదికను తెలియజేశారు. ఈ సమావేశంలో పెద్దిరెట్ల సత్యనారాయణ, పప్పు ఆదినారాయణ, కేశవరపు అప్పలరాజు, పెద్దిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా సుంకర విద్యాసాగర్



**కాకినాడ.పెన్ పవర్ మే 21 :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధిగా సుంకర విద్యాసాగర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు పార్టీ జె. సి. ఎస్ కన్వీనర్గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, కార్యకర్తల్లో నిబద్ధతకు ఆదర్శంగా నిలిచారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి, జిల్లాలో పార్టీ అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తల మధ్య అనుసంధానంగా నిలవడంలో విద్యాసాగర్ చూపించిన సామర్థ్యం, నిబద్ధత ఈ పదవికి అర్హత చేకూర్చాయి. ఈ నియామకంలో కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. సుదీర్ఘంగా పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న విద్యాసాగర్కు ఈ గుర్తింపు రావడం, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని వైసిపి శ్రేణులు అభిప్రాయపడ్డారు.వైసిపిలో క్రియాశీల కార్యకర్తలకు గౌరవం లభిస్తుందన్న నమ్మకాన్ని ఈ నియామకం మరింత బలపరుస్తుందని నేతలు అభివర్ణిస్తున్నారు.నాయకత్వం, సామర్థ్యం,నిబద్ధత కలిగిన వారికి ప్రోత్సాహం లభిస్తున్న నేపథ్యంలో, పార్టీ కార్యాచరణ మరింత వేగంగా ముందుకు సాగనుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు.విద్యా సాగర్ నియామకం తో పార్టీ శ్రేణులకు నూతనోత్సాహం వచ్చిందని సర్వత్రాహర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పార్లమెంటుకు సమావేశపరిచి వివరించండి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అమలాపురం,మే 21 :** అమలాపురం పట్టణంలో గిడుగు రుద్రరాజు నివాసం వద్ద విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి దేశంలో జరుగుతున్న పరిణామాల దృశ్య
పెహల్గాం లో జరిగిన సంఘటన ఇప్పుడు వరకు టెర్రరిస్టులను పట్టుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ నెల కావస్తున్న ఇప్పటివరకు ఒక్క టెర్రరిస్టును కూడా ఎందుకు పట్టుకోలేదో మాకు అర్థం కావట్లేదని కాంగ్రెస్ పార్టీ తరపున మేం అడుగుతున్నామని పిసిసి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. అంతేకాకుండా ప్రజలకు కూడా తెలియజేయవలసి ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వం పూర్తిగా చేయవలసిన బాధ్యతలను నెరవేర్చటలేదని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పార్లమెంటు సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్షాలకు తెలియజేయవలసిన బాధ్యత మోడీ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఒంటెద్దు పోకడ తో ముందుకు పోతున్నారని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు శ్రీనివాస్, కెకెసి అధికార ప్రతినిది పట్టణ అధ్యక్షుడు వంటెద్దు బాబి,అయితాబత్తుల సుభాషిని, యార్లగడ్డ రవీంద్ర, కుడుపూడి శ్రీనివాస్, ఏలేశ్వరపు రాధాకృష్ణ మొల్లేటి వెంకటేశ్వరరావు,అడపా మాచరయ్య తోపెల్ల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ నోట్లు చెలామణి కేసులో.ఇద్దరు అరెస్ట్.



**మండపేట. పెన్ పవర్.మే 21:**అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగ నోట్లు చెలామణి చేస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు మండపేట రూరల్ సిఐ పి దొర రాజు మీడియా కు తెలిపారు. అంగర కు చెందినకశెట్టి సత్యనారాయణ పిర్యాదు మేరకు ఈ నెల 20 న అంగర ఎస్ ఐ కేసు నమోదు చేశారు. రు 500 నకిలీ నోటు మార్చిన మన్యం వీర వెంకట సత్య సీతా రామారావు రాంబాబు, వారా నవీన్ లను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు సి ఐ తెలిపారు. రాజమండ్రి కి చెందిన మన్యం రాంబాబు అంగర శ్రీనివాస రైస్ మిల్ దగ్గర గల కశెట్టి సత్యనారాయణ పాన్ షాప్ వద్దకి 500 నోటు తీసుకుని వెళ్లాడు. సిగరేట్ ప్యాకెట్ కొన్నాడు. షాప్ యజమాని కి ఇచ్చాడు. పలుచగా ఉందని నకిలీ నోట్ అనే అనుమానం పై అతడిని వివరాలు అడిగాడు. దీంతో అతను అక్కడ నుండి బైక్ తీసుకుని పారిపోయేందుకు ప్రయత్నించగా అతన్ని పట్టుకున్నారు. కేసు నమోదు చేసి, అతడిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో పోలీసులు విచారించారు. ఇతని తో గతం లో దొంగనోట్లు వ్యాపారం చేసిన విజయవాడ కి చెందిన వార నవీన్ లు కలిసి రాజమండ్రి లో అతని ఇంటిలో లాప్టాప్ ప్రింటర్ ఉపయోగించి నకిలీ నోట్లు తయారు చేసి మార్చుతున్నట్లు చెప్పారు.
వీరి నుండి 44 నకిలీ 500 నోట్లు, ల్యాప్ ట్యాప్, కలర్ ప్రింటర్, బండ్ పేపర్లు, పెన్ డ్రైవ్, మోటర్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వీరిని ఆలమూరు కోర్టు లో హాజరు పరిచారు. 14 రోజులు రిమాండ్ విధించగా రాజమండ్రి సెంట్రల్ జైలు కు తరలించినట్లు సి ఐ తెలిపారు. వీరిపై 2020 లో కడియం పోలీస్ స్టేషన్ లో దొంగ నోట్లు కేసు నమోదు అయినట్లు సి ఐ దొర రాజు తెలిపారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులను జిల్లా ఎస్ పీ. బి కృష్ణారావు, ఎడిషన్ ఎస్ పి ఎ వి ఆర్ పి బి ప్రసాద్, రామచంద్రాపురం ఇన్ ఛార్జ్ డిఎస్పీ టి ఎస్ ఆర్ కే ప్రసాద్ లు అభినందించారు.

# మండపేట టిడిపి అధ్యక్షులు గా మత్సా నాగబాబు ఎన్నిక.

**మండపేట. పెన్ పవర్. మే 21:**పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన మాత్సా నాగ బాబు ఎన్నికయ్యారు.
మండపేట టిడిపి కార్యాలయంలో జరిగిన టౌన్ తెలుగుదేశం పార్టీ సమావేశం లో టిడిపి పట్టణ అధ్యక్షులుగా మండపేట కు చెందిన మాత్సా నాగ బాబు ఎన్నికయ్యారు. ఈయనను మండపేట ఎమ్మెల్యే ,రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు అభినందించారు.
కార్యదర్శి గా బత్తుల గణపతి ని నియమించారు. ఎమ్మెల్యే ను వీరు సత్కరించారు. పార్టీ పటిష్టత కు కృషి చేస్తానని నాగ బాబు అన్నారు. తనకు ఈ పదవి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ, మాజీ ఛైర్మన్ చంద్రు శ్రీ వర ప్రకాష్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వీ సాయి కుమార్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల రాంబాబు, కొవ్వాడ అప్పన్న బాబు, సిద్దిరెడ్డీ రామన్న కాపు, కాసిన కాశీ విశ్వనాథ్, ఆకుల సత్తిబాబు, ఈలీ తాతాజీ, సాధనాల చక్రపాణి, పుత్సకాయల సత్యనారాయణ, మద్దింశెట్టి శ్రీను, మద్దాల శ్రీనివాస్, శెట్టి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.కాపు సామాజిక వర్గానికి చెందిన నాగ బాబు ఎంపిక



పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాలో ఘనంగా ప్రారంభమైన యోగాంధ్ర మాసోత్సవం

- జూన్ 21న ఉత్తమ యోగ సాధకులకు అవార్డులు
- కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్






స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 21: జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని "యోగాంధ్ర 2025"లో భాగంగా పాడేరు తలారిసింగి గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల ఇండోర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. దినేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "యోగ పద్ధతుల ద్వారా శరీరం, మనస్సు, ఆత్మల సమన్వయంతో వ్యక్తి సమగ్ర శ్రేయస్సు సాధించవచ్చు. యోగ సాధన వల్ల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ సమతుల్యత మరియు ఆధ్యాత్మిక అభివృద్ధి కలుగుతాయి" అని తెలిపారు. విద్యార్థులలో ఏకాగ్రత పెరగడానికి, ఉద్యోగస్తులు ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగా ఉపయుక్తమని చెప్పారు. ఈ మాసోత్సవంలో నెల రోజులపాటు ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలన్న పిలుపుతో పాటు, జూన్ 21న ఉత్తమ యోగ సాధకులకు అవార్డులు ప్రదానం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. యోగ సాధన కోసం ప్రత్యేక యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం అనంతరం కూడా యోగా సాధనను కొనసాగించాలన్నారు. విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ యోగా డే ప్రధాన వేడుకల్లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్. ఎం.జే. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ, "యోగా భారతదేశంలో జన్మించి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పరమోన్నత సాధనగా ఎదిగింది" అన్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాల వల్లే ప్రపంచదేశాలు దీన్ని స్వీకరిస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జిల్లా అధికారులు, డిఆర్‌ఓ పద్మలత, డీఎంహెచ్‌ఓ, డాక్టర్.జమాల్ బాషా, ఇతర శాఖల అధికారి మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొని యోగ సాధనలో భాగస్వాములయ్యారు.

# ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్






- ఏ స్టేషన్ పరిధి లోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు
- పోలీస్ అధికారులు సిబ్బంది అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడినా తక్షణమే కఠిన చర్యలు

క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 21 :నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారు లతో కలిసి ఏడీసీపీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పనితీ రును పరిశీలించారు.నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు, వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్ డి పి ఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గంజా ఏటువంటి ఎన్ డి పి ఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపా రు.ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహించిన రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సి.పీ పూర్తిగా సమీక్షించా రు నగరంలో పోలీస్ స్టేషన్లో లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండిం గ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు, కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలు సుకున్నారు సి.పి ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమ స్యాత్మక ప్రాంతాలను సి.పి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసే లా నిర్దేశ సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూ ర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాం తాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పికెట్, అవసరం మేరకు డికాయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజా యి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధి లోనూ చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియజేయాలని తెలిపారు.నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తి స్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. పోక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గ ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలని తెలిపారు.విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్ (వి) ను పూర్తిగా లా %ం% ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు.సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించా రు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు.ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహారం చాలన్నారు.పోక్సో కేసుల పైన ఆరా తీశారు.

కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుం డా, కన్విక్షన్ పడే కేసుల సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు లోక్ అధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపా రు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆహ్వానించి పలు న్యాయ సంబంధిత అంశాలపై పరస్పరం చర్చిం చి, పోలీసు అధికారులు పలు న్యాయ సం బంధిత అంశాలలో తమ సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ను అడిగి నివృత్తి చేసుకు న్నారు.వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీ టింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. నగర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పూర్తి పారద ర్శకముగా తమ విధులు నిర్వర్తించాలని, విధు లలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్ప డినా, అవినీతికి పాల్పడినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ తెలిపారు. ఈ సమావేశంలో డి.సి.పి-01(ఎల్%ం% ఓ) అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్., డి.సి.పి-02(ఎల్%ం% ఓ) డి.మేరి ప్రశాంతి, డి.సి.పి(అడ్మిన్) కృష్ణ కాంత్ పటేల్,ఐ.పి.ఎస్. డి.సి.పి(క్రైమ్స్) కే.లతా మా ధురి నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ మహానాడు సభ స్థల ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర హొంమంత్రి వంగలపూడి అనిత

ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పలువురు ఎమ్మెల్యేలు.



పాయకరావుపేట, పెన్ పవర్ మే 22. రేపు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డు లో గల ప్రకృతి లేవేట్ సమీపాన మినీ మహానాడు నిర్వహిస్తున్నారని రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీందర్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని ఈ మినీ మహానాడు విజయవంతం చేయాలని రాష్ట్ర హోం మినిస్టర్ వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నీలంబరం మృతి బిర్సాముండా సొసైటికి తీరని లోటు

- డీఎల్ ఓ ఏపి కో-ఆర్డినేటర్ వనుగు శేషాద్రి.



ముంచంగిపుట్టు, పెన్ పవర్, మే 21.మండలంలో గల మాకవరం పంచాయితి, అల్లంగిపడ గ్రామానికి చెందిన బిర్సాముండ కో-ఆపరేటివ్ సొసైటి సభ్యుడు కుయలంగి నీలంబరం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం సొసైటికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ వనుగు శేషాద్రి అన్నారు. ఈ సందర్భంగా బుదవారం ఆయన మాట్లాడుతూ.. నీలంబరం శ్రీ బిర్సాముండా కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యుడిగా పనిచేస్తూ ఈనెల 20న రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమని, ఆంధ్ర – ఒడిస్సా సరిహద్దులో గల ఒనకడిల్లి ఎపి జెన్కో భవిష్యత్ ఆశయ సిద్ధాంతంతో పని చేస్తూ ఆంధ్ర – ఒడిస్సా ఉద్యోగ వివాదంపై పోరాటంలో సభ్యుడిగా ఉంటూ

తమ సొసైటీలో చురుకుగా పని చేస్తూ ఉద్యమాలను ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించేవారని గుర్తు చేశారు. అందరితో ఆప్యాయంగా, సహృదయంతో మాట్లాడే మంచి వ్యక్తిని కోల్పోవడం తమను ఎంతగానో కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చూపిన ప్రేమ, సేవా, ఉద్యమం మరపురాని జ్ఞాపకాలు తమ హృదయాలలో ఎప్పటికీ నిలిచే ఉంటాయని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## 50,51 వార్డులలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన





విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 21 : విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ పరిధిలోని 50, 51 వార్డుల లో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజ కవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ఆయా వార్డుల కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసా దు, రెయ్యి వెంకటరమణ తో కలిసి శంకుస్థాపన చేశారు. నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా 50వ వార్డు పరిధిలోని మురళి నగర్ వాకర్స్ పార్క్ అభివృద్ధి పనులకు, మాధవధార సాయిరాం నగర్ కొండం ప్రాంతాలలో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 58.90 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే 51 వ వార్డు భీమ్ నగర్ లో జీవీఎంసీ నిధుల నుండి సుమారు రూ . 16.20 లక్షల అంచనా వ్యయంతో సామాజిక భవన నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. వార్డులలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లా డుతూ ఉత్తర నియోజకవర్గం పనిచేస్తుందని ప్రజలకు సంక్షేమం తో పాటు అభివృద్ధి కార్య క్రమాలు నిరంతరం చేపడతామని, ఉత్తర నియోజకవర్గం లోని ప్రతి వార్డుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తామని శాసన సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఉప కార్య నిర్వాహక ఇంజనీరు భరణి, సహా యక ఇంజనీర్లు సతీష్, రత్నాకర్, పలువురు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలు పై ఉక్కుపాదం




క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 21 :ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ మోసాలకు పాల్పడుతు న్న ప్రధాన ముద్దాయికి సహకరిస్తున్న వ్యక్తుల ను చాకచక్యంగా పట్టుకున్న విశాఖపట్నం సిటీ పోలీస్ భారత ప్రభుత్వం "ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలపై ఉక్కుపాదం మోపి, వారి కార్యకలాపాలను నిషేధించినప్పటికీ, అక్కడ కృడ వారి ఉనికి చాటుతున్నారు. తాజాగా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఇతర గేమింగ్ బెట్టింగ్ కార్యకలాపాలు వైజాగ్ సిటీలో నిర్వహిస్తూ ఇదివరలో అరెస్టయినా ప్రధాన ముద్దాయి యొక్క స్టేట్మెంట్ ఆధారంగా అతనికి సహకరి స్తున్న ముద్దాయిలను విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్.శంఖబ్రత బాగ్చి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ వారు బెట్టింగ్ కేసులో పరారీలో ఉన్న , విజయనగరం జిల్లా కి చెందిన ఏ-2 ముద్దాయి అయిన గండి ను మధురవాడ నందు సైబర్ క్రైమ్ పోలీస్ వారు అరెస్టు చేసినారు. నిందితుడు వద్దనుండి 2స్మార్ట్ మొబైల్ ఫోన్లు, స్వాధీన పరుచుకున్నా రు. వాటిని పరిశీలించి బెట్టింగ్ కోసం ఉపయో గిస్తున్నట్లు గుర్తించి ఉన్నారు. తదుపరి ఈ కేసు దర్యాప్తులో భాగంగా విజయనగరం కి చెందిన ముద్దాయి ముద్దాయిలను అరెస్టు చేసే రిమాం డ్కు తరలించడం జరిగింది.

హెచ్చరిక: ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్లో మీకు తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువ లాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుంది. అందువలన ప్రజలెవరు కూడా బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని మనవి మరియు ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వ హించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా మీరు బెట్టింగ్ లో పాల్గొన్న మీ పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము.

సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా శ్రీ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# వై నాట్ పులివెందుల...

**కడప, మే 21, పెన్ పవర్:** ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ..ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగుపెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట. దీంతో కడప జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెందుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది. కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది.రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందులలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయిందివైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకున్న కూటమి పులివెందులపై స్పెషల్ ఫోకస్ పెంచిందట. జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత



చంద్రబాబు సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్%ౌ%టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు.ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలుపెట్టి పులివెందులపై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపించుకొని ఉపుమీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మారగా..మరికొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.మహానాడు వేదికగా పులివెందులలో వైఎస్ ఫ్యామిలీకి సన్నిహితులైన వారంతా ఇప్పుడు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరబోతున్నారట. నలుగురు కౌన్సిలర్లు, ముగ్గురు ఎంపిటిసిలు, ఇద్దరు సర్పంచ్ లతో పాటు మరో ముఖ్య నేత సైకిలెక్కుతున్నట్టు పులివెందులలో సౌండ్ విన్పిస్తోంది. ఐతే వైసీపీ నేతలు చేజారిపోకుండా జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా..నేతలు మాత్రం పార్టీ మారేందుకే సిద్ధమయ్యారన్న చర్చ నడుస్తోంది.మహానాడు వేదికగా%ౌ%పులివెందులలో వైసీపీని ఖాళీ చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు చక్రం తిప్పబోతున్నారన్న వార్త ఆపార్టీలో ఫుల్ జోష్ ను నింపుతోందట. ఇదే నిజమైతే పులివెందులలో కూడా వైసీపీకి ఎదురీత తప్పదా అన్న వార్తలు విన్పిస్తున్నాయి. అయితే చంద్రబాబు వేసే రాజకీయ వ్యూహాలను జగన్ ఎలా ఎదుర్కోబోతున్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారుతోంది. బాబు వేసే పొలిపటికల్ స్కెచ్ లకు ధీటుగా ఎలా అడుగులు ముందుకు వేయబోతున్నారనేది చూడాలి

# అందుబాటులోకి పురమిత్ర సేవలు
# గంటల్లో సమస్యలు పరిష్కారం

**విజయవాడ, మే 21 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో ఉన్న రెండు పౌర ఫిర్యాదుల పరిష్కార వేదికల మధ్య పోటీతో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయి. ప్రధానంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పౌర సేవల కోసం మునిసిపల్ శాఖ కొద్ది నెలల క్రితం తెచ్చిన పురమిత్ర యాప్ గంటల్లో సమస్యలు పరిష్కరిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో పౌర ఫిర్యాదుల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొద్ది నెలల క్రితం అందుబాటులోకి తెచ్చిన పురమిత్ర యాప్ ప్రజలకు నాణ్యమైన పౌర సేవల్ని అందించడంలో తోడ్పడుతోంది.పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఎవరికైనా కనీస అవసరాలు.. పట్టణ ప్రాంతాల్లో పన్నులు వసూలు చేసేందుకు ఉండే ఉత్సాహం పౌర సేవల విషయంలో ఉండదు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన పౌర సేవల కోసం మొబలై అప్లికేషన్‌ను పురపాలక శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.పుర మిత్ర యాప్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుంటే చాలు ఫిర్యాదిదారుడు ఎక్కడి నుంచైనా ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు. శానిటేషన్, పబ్లిక్ హెల్త్, తాగునీటి సరఫరా, టౌన్ ప్లానింగ్, పట్టణ పేదరిక నిర్మూలన, మునిసిపాలిటీల్లో పరిపాలనా వ్యవహారాలు, ఇంజనీరింగ్, స్ట్రీట్ లైటింగ్, రెవిన్యూ వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించారు.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి.పట్టణ ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. ఏ చిన్న అవసరం వచ్చినా మునిసిపల్ కార్యాలయాలను, సచివాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదు చేసిన వెంటనే పరిష్కరించేలా పురమిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఫిర్యాదును 12 నుంచి 24 గంటల వ్యవధిలోనే పరిష్కరించేలా ఏర్పాట్లు చేశారు.ప్రస్తుతం పురమిత్ర యాప్‌లో శానిటేషన్ అండ్ పబ్లిక్ హెల్త్ విభాగంలో 53రకాల సేవలు, తాగునీటి సరఫరాపై నాలుగు రకాల సేవలు, టౌన్ ప్లానింగ్ విభాగంలో 13 రకాల సేవలు, పట్టణ పేదరిక నిర్మూలనలో 12 రకాల సేవలు, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంబంధిత సేవల్లో 6 రకాలు, ఇంజనీరింగ్ విభాగంలో 16 రకాల సేవలు, స్ట్రీట్ లైట్స్ సమస్యలు 3 రకాలు, రెవిన్యూ సంబంధిత సేవల్లో 12 రకాల సేవల్ని అందుబాటులోకి తెచ్చారు. అన్ని విభాగాల్లో కలిపి 100కు పైగా పౌర సేవల్ని తక్షణమే అందించేలా ఏర్పాటు చేశారు.పురపాలికల్లో ప్రజా సమస్యలపై అధికార యంత్రాంగం తక్షణం స్పందించేలా ఇప్పటికే అన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు ఫిర్యాదులు అందేలా ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఫిర్యాదులు చేసేందుకు, నేరుగా ఫోటోలను అప్‌లోడ్ చేసేందుకు యాప్‌లోనే ఫోటోలు తీసేందుకు అవకాశం కల్పించారు. ఫిర్యాదులను టెక్ట్స్, వాయిస్ మెసేజీల రూపంలో పంపొచ్చు. సమస్య తీవ్రతను బట్టి తక్షణం స్పందించేలా అధికార యంత్రాంగానికి అవగాహన కల్పించారు."పుర మిత్ర" యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఆ తర్వాత దానిని మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలి. యాప్‌ను అన్ని వర్గాల ప్రజలు వినియోగించేలా సులువుగా అర్థమయ్యేలా డిజైన్ చేశారు.ఏపీలో పౌర సేవలపై ఫిర్యాదులను స్వీకరించేందుకు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ అందుబాటులో ఉంది. పీజీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల్ని సమన్వయం చేస్తుంది. పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదు చేయడానికి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.పీజీఆర్‌ఎస్‌తో పోలిస్తే పురమిత్ర అప్లికేషన్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం వేగంగా జరుగుతోంది. వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి ఫిర్యాదులను కార్పొరేషన్ల పరిధిలో గంటల వ్యవధిలోనే పరిష్కరిస్తోంది.గతంలో ప్రజా సమస్యలపై గ్రామ, వార్డుసచివాలయాలకు అనుబంధంగా పనిచేసిన వాలంటీర్ల దృష్టికి తీసుకు వెళితే వారి ద్వారా సచివాలయ సిబ్బంది మునిసిపల్ సేవల్ని అందించే వారు. ప్రస్తుతం ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సమస్యను నమోదు చేస్తే వాటిని పరిష్కరించేలా మొబైల్ యాప్ పని చేస్తోందిపురపాలక శాఖ పురమిత్ర యాప్ ద్వారా అందిస్తున్న సేవలు ఇతర ప్రభుత్వ శాఖలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రెవిన్యూ, సివిల్ సప్లైస్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, కమర్షియల్ టాక్సెస్ వంటి ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ప్రస్తుతం ఏపీలో మెటా భాగస్వామ్యంతో వాట్సాప్‌లోనే పౌర సేవలు అందుతున్నాయి. ఫిర్యాదుల పరిష్కారానికి పీజీఆర్‌ఎస్‌ను వినియోగిస్తున్నారు.

# రేషన్... పరేషాన్..

**ఒంగోలు, మే 21 పెన్ పవర్:** ఏపీలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు మరో 10 రోజుల్లో ముగియనుంది. దరఖాస్తుదారులకు మ్యారేజ్ సర్టిఫికేట్ సమస్య వెంటాడుతోంది. కార్డుల్లో సభ్యుల జోడింపు లేదా తొలగింపు, మార్పుచేర్పులకు వివాహ ధ్రువపత్రాలు అప్లోడ్ అడుగుతోందని సిబ్బంది అంటున్నారుఆంధ్రప్రదేశ్ లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు, రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం కల్పించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే దరఖాస్తుల్లో కొత్త చిక్కులు వస్తున్నాయి. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తుల్లో 80 శాతం బియ్యం కార్డుల్లో పేర్ల తొలగిపు లేదా జోడింపు వంటి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.రైస్ కార్డుల్లో పేర్ల తొలగింపు లేదా జోడింపునకు పత్రాల చిక్కొచ్చిపడింది. స్వయంగా మంత్రి, ఉన్నతాధికారులు మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరంలేదని చెబుతున్నా.. దరఖాస్తు సమయంలో మాత్రం అవి కావాల్సిందేనని సిబ్బంది అంటున్నారు. మరణించిన వారి పేర్లు మినహా ఇతరుల పేర్లు రైస్ కార్డుల నుంచి తొలగించే అవకాశం లేదని సిబ్బంది అంటున్నారు.ఈ నెల 7న ప్రారంభమైన ప్రక్రియలో ఇప్పటి వరకూ 3,48,399 దరఖాస్తులు అందాయి. వీటిలో 75 శాతం అప్లికేషన్లు కుటుంబ సభ్యులను కార్డుల్లో చేర్చుకునే ప్రక్రియలో వచ్చినవే. దీనికీ ఈకేవైసీ, సర్వర్ సమస్యలు వెంటాడుతున్నాయి.గ్రామాల్లో చాలా మందికి పెళ్లి ధ్రువీకరణ పత్రాలు ఉండవు. కొత్తగా పెళ్లైన వారు రైస్ కార్డులో కుటుంబసభ్యుడి పేరు చేర్చుకునేందుకు మ్యారేజ్ సర్టిఫికేట్ కావాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీంతో వీరంతా ఇప్పుడు కొత్తగా పెళ్లికార్డులు ప్రింట్ చేయించుకుంటున్నారు.సాధారణంగా పెళ్లైన 60 రోజుల్లోగా గ్రామ, వార్డు సచివాలయంలో పెళ్లి సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ గడువు దాటిపోతే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టూ తిరగాలి. ఇప్పుడు పెళ్లి సర్టిఫికేట్ లింక్ పెట్టడంతో...సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు పరుగులు పెడుతున్నారు. సర్టిఫికేట్ వచ్చేలాగా దరఖాస్తు గడువు ముగుస్తుందనే ఆందోళన దరఖాస్తుదారుల్లో మొదలైంది.వివాహ ధ్రువపత్రాలు అవసరం లేదని, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ నంబరు, ఫొటో ఇస్తే దరఖాస్తు అప్లోడ్ అవుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే మ్యారేజీ సర్టిఫికేట్ అప్లోడ్ చేస్తేనే ప్రాసెస్ ముందుకు వెళ్తుందని సచివాలయ సిబ్బంది అంటున్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్ చేయకపోవడంతో ఈ సమస్య వస్తుందని చెబుతున్నారు.హౌస్ హోల్డ్ డేటా ఎనేబుల్ చేయకపోవడంతో సమస్యలు వస్తున్నాయని సచివాలయ సిబ్బంది అంటున్నారు. ఒకే తెల్ల రేషన్ కార్డుపై...రెండు రైస్ కార్డులు ఉంటున్నాయి. కుటుంబ సభ్యులంతా ఒకే మ్యాపింగ్ కింద ఉంటున్నారు. కుటుంబ విభజన అవకాశం లేకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది.హౌస్ హోల్డ్ డేటా విభజనకు కూడా ఎనేబుల్ చేయాలని కోరుతున్నా...అధికారులు పట్టించుకోవడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు.బియ్యం కార్డుల దరఖాస్తుదారులను సర్వర్ ముప్పుతిప్పలు పెడుతోంది. ఉదయం వచ్చిన వారిని సాయంత్రం వరకూ సచివాలయాల్లో కూర్చోబెడుతోంది. సర్వర్లు సరిగ్గా పనిచేయడంలేదని, పనిచేసిన కాసేపు ఏదో సమస్యలు వస్తున్నాయంటున్నారు.మొబైల్ ద్వారా ఈకేవైసీ చేయాలన్నా, సర్వర్ సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. మరో 10 రోజుల్లో రేషన్ కార్డుల దరఖాస్తులు ముగుస్తాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## బెంగళూరుకు వందే భారత్ ట్రైన్...

**తిరుపతి, మే 21 పెన్ పవర్:** విజయవాడ - బెంగుళూరు మధ్య త్వరలో వందే భారత్ రైలు పరుగులు తీయనుంది. ఇప్పటికే పాలనాపరమైన అనుమతులు లభించగా, ట్రైన్ సర్వీస్ ప్రారంభించడంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. విజయవాడ నుంచి తిరుపతి మీదుగా 9గంటల్లోనే బెంగుళూరు చేరుకునేలా ప్రయాణ సమయాన్ని ఖరారు చేశారు.విజయవాడ బెంగుళూరు మధ్య వందే భారత్ సర్వీస్ త్వరలో అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విశాఖపట్నం మధ్య విజయవాడ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి బెంగుళూరుకు మరో సర్వీసును ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమైంది.విజయ వాడ-బెంగళూరు మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ పట్టాలెక్కనుంది. విజయవాడ నుంచి బెంగుళూరు వైపు పరిమిత సంఖ్యలో రైళ్లు ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విజయవాడ నుంచి ప్రస్తుతం ?యశ్వంతపూర్ రైలు మాత్రమే బెంగుళూరుకు ఉంది. దీంతో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఫుల్ ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి. ఈ మార్గంలో కొత్త రైళ్లను ప్రవేశపెట్టాలని చాలా కాలంగా డిమాండ్ ఉంది. కొత్త రైలును తిరుపతి మీదగా బెంగుళూరుకు నడుపుతారు.వందేభారత్ సిరీస్ రైళ్లు మొదలైన తర్వాత విజయవాడ- బెంగుళూరు మధ్య కొత్త రైలును ప్రారంభించాలని స్థానిక ప్రజల నుంచి డిమాండ్ వచ్చింది. తొలి దశలో సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య మొదటి రైలు ప్రారంభమైంది. ఆ తర్వాత విశాఖ నుంచి హైదరాబాద్‌కు మరో వందే భారత్ ప్రారంభించారు. రెండు రైళ్లు ఏకకాలంలో విశాఖపట్నం, సికింద్రాబాద్ నుంచి గమ్య స్థానాలకు బయల్దేరుతున్నాయి.ఇకపై బెంగుళూరుకు వందే భారత్ రైలును నడిపేందుకు రైల్వే అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విజయవాడ నుంచి బెంగుళూరుకు ప్రస్తుతం ప్రయాణ సమయం 12 గంటలకు పైగా పడుతోంది. వందే భారత్ రైలు అందుబాటులోకి వస్తే తొమ్మిది గంటల్లోనే గమ్య స్థానాన్ని చేరుకోవచ్చు. దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.వందే భారత్ రైలుతో బెంగళూరు వెళ్లే వారితో పాటు తిరుపతి వెళ్లే భక్తులకు కూడా అనువుగా ఉంటుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ చైర్ కార్ బోగీలు, ఒక ఎగ్జిక్యూటివ్ చైర్ కార్‌తో ఈ సర్వీస్ నడుపుతారు. వారంలో మంగ ళవారం మినహా ఆరు రోజులు నడిచేలా షెడ్యూల్ ఖరారు చేశారు.ట్రైన్ నంబర్ 20711 విజయవాడ-బెంగుళూరు వందే భారత్ విజయవాడలో ఉదయం 5.15 బయలుదేరి తెనాలి 5.39కు చేరుతుంది. ఒంగోలు 6.28, నెల్లూరు 7.43, తిరుపతి, 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్యాహ్నం 14.15 గంటలకు చేరుతుంది.తిరుగు ప్రయాణంలో అదే రోజు ట్రైన్ నంబర్ 20712 బెంగ ళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభం అవుతుంది. కృష్ణరాజపురం మధ్యాహ్నం 2.58,కాట్పాడి 5.23, చిత్తూరు సాయంత్రం 5.49, తిరుపతి 6.55, నెల్లూరుకు రాత్రి 8.18, ఒంగోలుకు రాత్రి 9.29, తెనాలి రాత్రి 10.42, విజయవాడ 11.45కు చేరుతుంది.ప్రస్తుతం విజయవాడ మీదుగా మచిలీపట్నం-యశ్వంతపూర్ రైలు మాత్రమే ప్రయాణికులకు అందుబాటులో ఉంది. వందే భారత్ అందుబాటులోకి వస్తే బెంగుళూరులో ఉద్యోగాలు చేసే ఐటీ ఉద్యోగులతో పాటు తిరుపతికి అదనపు కనెక్టివిటీ ఏర్పడుతుంది.

## మత్తెక్కిస్తారు...
## మైమరిపిస్తారు.. దోచేస్తారు..

**విజయవాడ, మే 21 పెన్ పవర్:** అమ్మాయిలతో మాట్లాడాలంటే భయమా? వెంటనే మీ పిరికితనాన్ని పక్కనపెట్టేయండి.. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని.. మీకు నచ్చిన అమ్మాయిలతో చాటింగ్ చేసేయండి.. అంటూ.. మత్తుగా అందమైన అమ్మాయిలు మాటలు చెబుతారు. ఆ మాయమాటల వలలో పడి ఎందో విద్యార్థులు, ఉద్యోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు.మత్తెప్రేమగా మాటలు కలపుతారు. నెమ్మదిగా డేటింగ్‌కి పిలుస్తారు. చివరికి చీటింగ్ చేస్తారు. మోసాలే లక్ష్యంగా యాప్‌లోని మహిళలు, నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల నిలువుదోపిడీకి గురై యువకులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, చదువుకునే విద్యార్థులే వీరి టార్గెట్.ఖాళీగా ఉన్నాం కదా... బోర్ కొడుతుందనో.. సరదాగా చాటింగ్‌కు దిగారా? ఇక అంతే సంగతులు. ఒక్కసారి వారి మాయలో పడితే.. రకరకాలుగా టార్చర్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఓ ఇంజనీర్‌కు డేటింగ్ యాప్‌లో ఓ మహిళ పరిచమైంది. తనది హైదరాబాద్ అని పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరు వీడియో కాల్ వరకు వచ్చారు. అన్నింటినీ ఆమె తన ఫోన్లో రికార్డు చేసింది. ఇక బెదిరింపులకు దిగింది. బంధువులు, స్నేహితులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో ఆ వీడియోలు పెడతానని బెదిరించి.. అతని నుంచి ఏకంగా రూ.28 లక్షలు వసూలు చేసింది.ప్రస్తుతం అనేక రకాల చాటింగ్, డేటింగ్ యాప్‌లు మార్కెట్లో ఉన్నాయి. మెసేజ్‌లకు నగదు చెల్లిస్తే.. కొంత సమయం వరకు అమ్మాయిలు చాటింగ్ చేస్తారు. సమయం అయిపోయన తర్వాత అందులో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనాల్సి ఉంటుంది. అలా కాయిన్స్ కొంటే.. మెసేజ్ చాటింగ్, వీడియో చాటింగ్ ఇలా వివిధ రకాలుగా ఆప్షన్స్ వస్తాయి. ఇక్కడి నుంచి డబ్బులు కాజేయడం ప్రారంభమవుతుంది. యాప్ నిర్వాహకులు అమ్మాయిలను నియమించుకొని.. జీతం తోపాటు వారికి కస్టమర్ నుంచి వచ్చిన డబ్బులో కమిషన్ కూడా ఇస్తున్నారు. ఇలా పెద్దఎత్తున చాటింగ్, డేటింగ్ పేరుతో మాఫియా నడుపుతున్నారు.యాప్‌లో వీడియో కాల్ చేయాలని యువతులు, మహిళలు రెచ్చగొడతారు. వారు చెప్పినట్లు చేసిన అనేక మంది ఉద్యోగులు, విద్యార్థులు జీవితం నాశనం చేసుకున్నారు. గతేడాది కృష్ణా జిల్లాకు చెందిన ఓ ఎంపీడీవో.. ఇలానే ఓ వీడియో చాట్ చేశారు. దాన్ని రికార్డు చేసుకున్న ఆ మహిళ.. ఎంపీడీవోను బెదిరించింది. రూ.20 లక్షల వరకు వసూలు చేసింది. అయినా వదిలిపెట్టలేదు. వీడియోలు ఉన్నతాధికారులకు పంపుతానని బెదిరింపులకు పాల్పడగా.. చివరికి ఆ ఎంపీడీవో ఆత్మహత్య చేసుకున్నారు.పని ఒత్తిడిలో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వర్క్ ఫ్రం హోం చేసేవారు, విద్యార్థులు.. 22 నుంచి 35 ఏళ్ల వయసున్నవారే వీరి లక్ష్యం. ఒంటరిగా పీలవుతున్నారా? లైఫ్‌లో ఎంజాయ్‌మెంట్ కోరుకుంటున్నారా.. అంటూ తమవైపు లాగుతారు. హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి.. ఓ డేటింగ్ యాప్‌లో ఓ యువతి పరిచయం అయింది. తాను వైద్యురాలినని, విదేశాల్లో ఉంటున్నానని మాట కలిపింది. ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే.. బాగా రిటర్న్ వస్తాయని నమ్మబలికింది. అలా అతని నుంచి తనకు తెలిసిన ఖాతాకు రూ.45 లక్షలు ట్రాన్స్‌ఫర్ యించుకుంది. ఆ తర్వాత ముఖం చాటేసింది. మోసపోయానని గుర్తించిన ఆ టెక్కీ.. పోలీసులను ఆశ్రయించారు.విజయవాడకు చెందిన శేఖర్ అనే స్టూడెంట్‌కు.. యాప్‌లో ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పబ్ వరకు వెళ్లింది. ఒకరోజు పబ్‌కు తీసుకెళ్లి.. అన్నీ ఖరీదైన వాటిని ఆర్డర్ చేసింది సదరు యువతి. రూ.20. నుంచి రూ.30 వేల వరకు శేఖర్‌తో ఖర్చుచేయించింది. అయితే.. అప్పటికే ఆ పబ్ నిర్వాహకులతో ఒప్పందం చేసుకున్న యువతి.. కమీషన్ తీసుకుందని.. శేఖర్‌కు తెలిసింది. దీంతో అతను పోలీసులను ఆశ్రయించాడు. ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి

**హయత్ నగర్: పెన్ పవర్:** హయత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని కుంట్లూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న డీసీఎం కారు వేగంగా ఢీకొట్టింది. ఘటనలో ముగ్గురు అక్కడికకక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా వుండడంతో హాస్పిటల్ కు తరలించారు. కారు లో ఇరుకుపోయిన పోలీసులు మృతదేహాలను గడ్డపార సహాయంతో బయటికి తీసారు. మృతులు అదే గ్రామానికి చెందిన యువకులు కావడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి

## ఉమ్మడి కరీంనగర్ వ్యాప్తంగా అకాల వర్షాలు
## రహదారులు జలమయం..ధాన్యం నీటిపాలు

**కరీంనగర్: పెన్ పవర్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అకాల వర్షం అన్నదాతను ఆందోళన చేస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఉరుములు మెరుపులతో బుధవారం తెల్లవారుజామున జోరువాన పడింది. మెట్ పల్లి లో రహదారులు జలమయమయ్యాయి... పవర్ సప్లై కి అంతరాయం ఏర్పడింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నీళ్లు నిలిచి ధాన్యం తడిసింది. మెట్పల్లి మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసిపోవడంతో పాటు కొంత కొట్టుకుపోయింది. తూకం వేసిన ధాన్యం బస్తాలు సైతం తడిసిపోవడంతో రైతులు ఆవేదనతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం చుట్టూ నీళ్లు నిలవడంతో వర్షపు నీటిని తొలగిస్తూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో తూకం కాక, తూకం వేసిన ధాన్యం తరలింపులో జాప్యం చేయడంతో అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోనరావుపేట మండలం నిజామాబాదులో 4.38, గంభీరావుపేట మండలం గజసింగవరం లో 3.95, కోనరావుపేట మండలం మర్దన్నపేటలో 3.68, వీర్నపల్లి మండలం కేంద్రంలో 3.6 సెంటీమీటర్లు వర్షం నమోదు అయింది.

## సెంచరీ తర్వాత 500 కంటే ఎక్కువ మిస్డ్ కాల్స్ వచ్చాయి.. నాకు ఎవరూ అవసరం లేదు: సూర్యవంశీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. 14 ఏళ్ళ వయసులోనే ఈ మెగా టోర్నీలో ఆడిన అతి పిన్న వయస్కుడిగా రికార్డ్ సృష్టించాడు. లక్నో సూపర్ జయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో అరంగేట్రం చేసిన వైభవ్ ఐపీఎల్ లో తాను ఎదుర్కొన్న తొలి బంతికే సిక్స్ కొట్టి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు. సన్ రైజర్స్ తో జరిగిన రెండో మ్యాచ్ లో భువనేశ్వర్ బౌలింగ్ లో రెండు సిక్సర్లు కొట్టి ఫ్యూచర్ స్టార్ అంటూ కితాబులందుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ పై 35 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని ఐపీఎల్ లో సంచలనంగా మారాడు. సూర్యవంశీ ఇన్నింగ్స్ లో 7 ఫోర్లతో పాటు ఏకంగా 11 సిక్సర్లున్నాయి. తన సెంచరీ గాలివాటం కాదని నిరూపిస్తూ చెన్నై సూపర్ కింగ్స్ పై మంగళవారం (మే 20) 27 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి సత్తా చాటాడు. ఓవరాల్ గా ఈ ఐప్లె లో వైభవ్ ఇప్పటివరకు 7 మ్యాచ్ ల్లో 200 పైగా స్ట్రైక్ రేట్ తో 252 పరుగులు చేసి రాజస్థాన్ జట్టుకు ఆశాకిరణంలా మారాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ ముగిసిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ ద్రవిడ్.. సూర్యవంశీతో నువ్వు సెంచరీ చేసిన తర్వాత నీళ్లు ఎన్ని ఫోన్ కాల్స్ వచ్చాయి అని అడిగాడు. దానికి వైభవ్ చెప్పిన సమాధానం సోషల్ మీడియాలో ఆకట్టుకుంటుంది. వైభవ్ సూర్యవంశీ మాట్లాడుతూ.. " సెంచరీ తర్వాత చాలామంది నా దగ్గరకు వచ్చే ప్రయత్నం చేశారు. కానీ సక్సెస్ తర్వాత చుట్టూ జనం ఉండడం నాకు నచ్చలేదు. నాకు 500 కంటే ఎక్కువ మిస్డ్ కాల్స్ వచ్చాయి, కానీ నేను ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాను, నా ఫ్యామిలీ, నాకున్న కొంతమంది ఫ్రెండ్స్ నాకు చాలు". అని వైభవ్ బదులిచ్చాడు. సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా ముగిసిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో 13 ఏళ్లు కుర్రాడు వైభవ్ సూర్యవంశీ జాక్ పాట్ కొట్టాడు. రూ.30 లక్షల బేస్ ప్రైజ్?తో వేలంలోకి వచ్చిన ఈ యువ క్రికెటర్?ను రాజస్థాన్ రాయల్స్ కోటీ పది లక్షలకు దక్కించుకుంది.

## ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్.. సౌతాఫ్రికా కొత్త జెర్సీ ఆవిష్కరణ




**హైదరాబాద్ పెన్ పవర్:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్ల మధ్య జూన్ 11 నుంచి 15 మధ్య జరగనుంది. ప్రతిష్టాత్మక లార్డ్స్ వేదికగా జరగనున్న ఈ మెగా ఫైనల్ కు ఇప్పటికే ఇరు జట్లు తమ స్క్వాడ్ ప్రకటించారు. ఫైనల్ కు మరో 20 రోజుల సమయం ఉన్న నేపథ్యంలో సౌతాఫ్రికా బుధవారం (మే 21) తమ ఫైనల్ కు ఆడబోయే తమ జెర్సీని రివీల్ చేశారు. ఈ జెర్సీలో కుడివైపు ఐసీసీ WTC ఫైనల్ 2025 అని రాసి ఉంది. ఎడమ వైపు ప్రోటీస్ లోగో ఉంది. మధ్యలో తమ దేశం పేరు సౌతాఫ్రికా అని రాయబడి ఉంది. జెర్సీ ఎడమ వైపు భుజానికి బీర్ బ్రాండ్ లోగో 'కాజిల్ లాగర్' ఉంటుంది. ఈ మెగా ఫైనల్ కు 15 మంది ఆటగాళ్ల సౌతాఫ్రికా స్క్వాడ్ ను మంగళవారం (మే 13) ప్రకటించారు. కగిసో రబాడ, మార్కో జాన్సెన్, డేన్ పాటర్సన్, వియాన్ ముల్డర్, కార్బిన్ బాష్ వంటి పేసర్లతో ఫాస్ట్ బౌలింగ్ లైనప్ పటిష్టంగా కనిపిస్తుంది. వీరికి తోడు లుంగీ ఎన్గిడి స్క్వాడ్ లో చోటు దక్కించుకున్నాడు. బ్యాటింగ్ లో కెప్టెన్ బావుమాతో పాటు.. ఐడెన్ మార్క్రామ్, టోనీ డి జోర్జీ, ర్యాన్ రికెల్టన్, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్‌హామ్ సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. వికెట్ కీపర్ గా కైల్ వెర్రెయిన్ కొనసాగనున్నాడు. కేశవ్ మహారాజ్, సేనురాన్ ముత్తుస్వామి రూపంలో జట్టులో ఇద్దరు స్పిన్నర్లు ఉన్నారు. ఆస్ట్రేలియా టెస్ట్ స్క్వాడ్ ప్రకటించిన కాసేపటికి సౌతాఫ్రికా తమ జట్టును ప్రకటించడం విశేషం. జూన్ 11 నుంచి 15 మధ్య ఫైనల్ జరగనుంది. జూన్ 16ని రిజర్వ్ డేగా కేటాయించారు. వరుసగా మూడోసారి ఈ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఇంగ్లాండ్ లోనే జరగబోతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ గా బరిలోకి దిగుతున్న ఆస్ట్రేలియా 2023 ఓవల్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో 229 పరుగుల భారీ తేడాతో భారత్ ను ఓడించింది. ఆస్ట్రేలియా వరుసగా రెండో సారి టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కు అర్హత సాధించగా.. సౌతాఫ్రికాకు ఇదే తొలిసారి. జూన్ 3 న సస్సెక్స్ తో సౌతాఫ్రికా వార్మప్ మ్యాచ్ ఆడనున్నారు. ప్రస్తుతం సౌతాఫ్రికా ప్లేయర్స్ ఐపీఎల్‌లో ఆడుతూ బిజీగా ఉన్నారు. గ్రూప్ దశ ముగిసిన తర్వాత చాలా మంది సఫారీ క్రికెటర్లు ఇంగ్లాండ్‌కు వెళతారు. ఒకవేళ తమ జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధిస్తే మే 25న టోర్నమెంట్ ముగిసిన తర్వాత మిగిలిన వారు సౌతాఫ్రికా జట్టులో చేరతారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2023-25 లో భాగాంగా ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా జట్లు అధికారికంగా డబ్ల్యూటీసీ ఫైనల్ కు చేరుకున్నాయి.

**టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025 ఫైనల్‌కు దక్షిణాఫ్రికా జట్టు**

టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, ఐడెన్ మార్క్‌రామ్, వియాన్ ముల్డర్, మార్కో జాన్సెన్, కగిసో రబడ, కేశవ్ మహరాజ్, లుంగి ఎన్గిడి, కార్బిన్ బాష్, కైల్ వెర్రెయిన్ (వికెట్ కీపర్), డేవిడ్ బెడింగ్‌హామ్, ట్రిస్టన్ స్టబ్స్, ర్యాన్ రికెల్టన్, సెనూర్న్ రికెల్టన్

## యువ ఆటగాళ్లకు కీలక సూచనలు చేసిన ధోనీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన హోరాహోరీ పోరులో రాజస్థాన్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ యువ క్రికెటర్లతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారికి పలు విలువైన సలహాలు, సూచనలు అందజేశారు. యువ ఆటగాళ్లను ఉద్దేశించి ధోనీ మాట్లాడుతూ, "మీ మీద అంచనాలు పెరిగినప్పుడు ఒత్తిడికి గురికావొద్దు. సీనియర్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది నుంచి నేర్చుకోండి. యువ ఆటగాళ్లు 200 ప్లస్ స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేయాలనుకున్నప్పుడు, బ్యాటింగ్‌లో నిలకడ కొనసాగించడం కష్టమే. అయినా మ్యాచ్‌లో ఏ దశలో అయినా సిక్సలు కొట్టగల సామర్థ్యం వారి సొంతం" అని అన్నారు. అంచనాల భారాన్ని మోయకుండా సహజసిద్ధమైన ఆటతీరును ప్రదర్శించాలని యువకులకు సూచించారు. ఇదే క్రమంలో తమ జట్టు ప్రదర్శనపైనా ధోనీ స్పందించారు. "మేం ప్రత్యర్థి జట్టు ముందు మంచి లక్ష్యమే ఉంచాం. కానీ మ్యాచ్ ఆరంభంలో త్వరత్వరగా వికెట్లు కోల్పోవడంతో లోయర్, మిడిల్ ఆర్డర్‌పై ఒత్తిడి పడింది. బ్రెవిస్ చక్కటి ఇన్నింగ్స్ ఆడాడు. అతడు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు రన్‌రేట్ చక్కగా ఉంది. కానీ మేం మొదట్లోనే వికెట్లు కోల్పోవడంతో దాన్ని కొనసాగించలేకపోయాం" అని ధోనీ వివరించారు. అలాగే, పేసర్ కాంబోజ్ బౌలింగ్‌ను ప్రశంసిస్తూ, "కాంబోజ్ చక్కగా బౌలింగ్ చేశాడు. మనం ఊహించిన దానికంటే అతడి బంతులు మనల్ని వేగంగా తాకుతాయి. పవర్‌ప్లేలో మూడు ఓవర్లు బౌలింగ్ చేయడమంటే అంత తేలిక కాదు. కానీ కాంబోజ్ బాగా బౌలింగ్ చేశాడు" అని ధోనీ కొనియాడారు. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. అనంతరం, రాజస్థాన్ రాయల్స్ 17.1 ఓవర్లలోనే కేవలం 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

## మినిమం 500 కోట్ల క్లబ్ ఛాన్సుందా?



యాషిక ఆనంద్ అద్భుతమైన ఎరుపు రంగు దుస్తులలో మెస్మరైజ్ చేసింది!







గలాజలా ఈవెంట్ కోసం మాళ్వీ మల్హోత్రా సొగసైన క్రీమ్ డ్రెస్‌లో మెరిసింది

2025 ప్రథమార్ధం నెలరోజుల్లో ముగుస్తుంది. జూలై నుంచి ద్వితీయార్ధం ప్రారంభం సినీపరిశ్రమకు ఎలా ఉండబోతోంది? అంటే భారతీయ సినీపరిశ్రమలో పలు క్రేజీ చిత్రాలు విడుదలకు రానున్నాయి. వీటిలో హృతిక్- తారక్ నటించిన వార్ 2 ఆగస్టులో విడుదల కానుండగా, అదే సీజన్ లో సూపర్ స్టార్ రజనీకాంత్ - లోకేష్ కనగరాజ్ ల డెడ్లీ కాంబినేషన్ కూలీతో బరిలో దిగుతోంది. ఇది బాషా రేంజులో మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ అని చెబుతున్నారు. ఇందులో కూలీగా నటిస్తున్న రజనీ నేపథ్యం ఉత్కంఠ పెంచుతుందని కూడా గుసగుస వినిపిస్తోంది. వార్ 2- ఆగస్టులో వస్తుండగా, ఈ చిత్రానికి పోటీగా %-%కూలీ%-% రావడం బాక్సాఫీస్ వద్ద సంఖ్యలను తగ్గిస్తుంది. ఈ రెండు భారీ సినిమాల నడుమ క్లాష్ ఏర్పడుతుందని అంచనా. అయితే ఈ రెండు సినిమాలు స్టార్ పవర్ దృష్ట్యా దర్శకుడు, బ్యానర్ దృష్ట్యా 500 కోట్ల క్లబ్ లో మినిమం అడుగుపెడతాయని అంచనా వేస్తున్నారు. బ్లాక్ బస్టర్ టాక్ వినిపిస్తే 500-1000 కోట్ల మధ్య వసూళ్లు దక్కే వీలుంటుందని భావిస్తున్నారు. అయితే ప్రజలకు థియేటర్లకు రావడానికి అవసరమైన అన్ని పరిస్థితులు అనుకూలిస్తేనే ఇది పాజిబుల్.తదుపరి ప్రభాస్ - ది రాజా సాబ్- విడుదలకు వస్తుంది. మారుతి ఈ సినిమాని పూర్తి చేసేందుకు చాలా ఎక్కువ సమయం తీసుకున్నాడు. దానికి తగ్గట్టే విజువల్స్ పరంగా స్టన్ చేస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అలాగే కన్నడ నటుడు రిషబ్ శెట్టి %-%కాంతార ప్రీక్వెల్%-%ని అక్టబర్ లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. బాలయ్య బాబు అఖండ 2 కూడా సూపర్ ఫోర్స్ తో దూసుకొస్తోంది. బాలయ్య బాబు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో వేచి చూడాలి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com